Vol. IV

Book - 2

3rd September, 1985

(Tuesday)

12 Bhadra, 1907 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| 1. | Oral Answers to Questions | | 1 |
| 2. | Short Notice Questions and Answers | ... | 28 |
| 3. | Business of the House | ... | 41 |
| 4. | Matter Under Rule 329 | ... | 44 |
| | re : Arrest of Watchman Municipal High School, Santhapet, Chittoor and Kidnapping of Sri Lokanadhan Naidu at Chittoor. | | |
| 5. | Point of Information | ... | 51 |
| | re : Statement made by the Chief Minister at Delhi on Supreme Court Judgment regarding Retired Govt. Employees. | | |
| | Papers Laid on the Table. | ... | 70 |

Contd. on 3rd Cover

Printed by the Print Links Printers Chappel Road, on behalf of Directeor of Printing, Government of Andhra Pradesh, [illegible]
1985.

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker: | ... | Sri G. Narayana Rao |
| Deputy Speaker: | ... | Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairmen: | ... | Smt. Y. Sita Devi |
| | ... | Sri M. Rajaiah |
| | ... | Sri H. B. Narsa Goud |
| | ... | Sri K. Yerram Naidu |
| | ... | Sri D. Sripada Rao |
| | ... | Sri C. Narsi Reddy |
| Secretary: | ... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries: | ... | Sri A. V. G. Krishna Murthy |
| | | Sri C. Venkatesam |
| Assistant Secretaries: | ... | 1. Sri P. Bashaiah |
| | ... | 2. Sri N. Pattabhirama Rao |
| | ... | 3. Sri P. Satyanarayana Sastry |
| | ... | 4. Sri P.V.K.L.N.V. Raghava Sarma |
| | ... | 5. Sri V.V. Subrahmanyam |
| | ... | 6. Sri K.R. Gopal |
| | ... | 7. Sri T. Muralidhara Rao |
| | ... | 8. Sri V.V. Bhaskara Rao |
| | ... | 9. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter: | ... | Smt. M.V.S. Jayalakshmi |

CONTENTS (Contd.)


Pages

7. Annual Financial Statement (Budget) for 1985-86
Demands for Grants ... 71

Treasury and Account Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jail Administration
Fire Services
Stationery and Printing Department
Administration of Justice

బి. ప్రస్తుతం ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రోజక్టు వ్యయం 216 కోట్ల రూపాయలవరకు ఉండగలదని భావించడం జరుగుతున్నది.

సి. ప్రణాళిక సంఘంవారి ఆమోదంతో దానిని 7వ ప్రణాళికలో చేర్చడం జరుగుతుందని ఆశిస్తున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు : లోగడ ముఖ్యమంత్రిగారు దీనికి ఫౌండేషను స్టోను వేస్తామని చెప్పారు. ఇంతవరకు ప్లానింగు కమీషను క్లియరెన్సు లేకుండా, బడ్జెటు ఏ లొకేషన్ లేకుండా ఈ ప్రాజెక్టుకు ఫౌండేషను వేస్తామని ఎట్లాగవాగ్దానం చేసారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డువారు అవసరమైన సర్వే అండ్ ఇన్వెస్టిగేషను చేయాలని ఆమోదించడం జరిగింది. ప్లానింగు కమిషనువారు సర్వే అండ్ ఇన్వెస్టిగేషనుకు నిధులను ఆమోదించడం జరిగింది. అందువల్ల ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) : ముద్దనూరు దగ్గర నెలకొల్పబోయేది 110 మెగావాట్ల యూనిటా లేక 210 మెగావాట్ల యూనిటా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : 110 మెగావాట్ల యూనిట్సు రెండు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) : శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో పోలవరం ప్రోజక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ప్లానింగు కమీషనుకుపంపించి అక్కడినుంచి క్లియరెన్సురాకపోయినా అంజయ్యగారు ఫౌండేషన్ స్టోన్ వేయలేదా?

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు : ఈ ప్రశ్నకు అది రిలవెంటు కాదు.

మిస్టరు స్పీకరు : నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ కూచిపూడి ప్రభాకర రావు : గతంలో కాంగ్రెసువారు తప్పులుచేసారని చెబుతూ ఇప్పుడు మీరు ఎందుకు తప్పులు చేస్తారు?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : భారతదేశంలో 210 మెగావాట్ల యూనిట్సు కాని 500 మెగావాట్ల యూనిట్సు కాని ప్రతిపాదించేటప్పుడు మీరు 110 మెగావాట్ల యూనిట్సు ఎందుకు ప్రతిపాదించారు? 110 మెగావాట్ల యూనిట్సువల్ల కిలోవాట్ కు 8 పైసలు ఎక్కువ భారం ప్రభుత్వం మీద పడుతుందని అనుకొంటున్నారు కదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ : నిపుణుల సలహాలు తీసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పిన విషయం నిపుణులు నిజమేననిచెబితే రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## DROUGHT PRONE AREAS

145—

*718-Q - Sri C. Narsi Reddy, Makthal will the Minister for Psnchayat Raj be pleased to state.

a) the areas declared as drought prone in the State ;

b) Funds allotted for the programme by the Central and State Governments during the current year ; and

c) the total expenditure incurred so far ?

పంచాయిత్‌రాజ్ శాఖ మంత్రి : శ్రీ కె. రామచంద్రరావు

రాష్ట్రంలో ఈ క్రిందిప్రాంతాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగా ప్రకటించారు:-

| | జిల్లా పేరు | బ్లాకుల సంఖ్య |
|---|---|---|
| 1. | అనంతపురం | 16 |
| 2. | చిత్తూరు | 8 |
| 3. | కడప | 6 |
| 4. | కర్నూలు | 13 |
| 5. | మహబూబ్‌నగర్ | 12 |
| 6. | ప్రకాశం | 9 |
| 7. | రంగారెడ్డి | 3 |
| 8. | నల్గొండ | 2 |
| | మొత్తం | 69 |

1985-86 సంవత్సరానికి అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమం క్రింద బడ్జెటులో రూ. 990 లక్షలు కేటాయించడం జరిగింది. ఆ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 నిష్పత్తిలో భరిస్తాయి. సిబ్బంది వ్యయం మొదలైన వాటిని సర్దుబాటు చేసినతర్వాత 1984-85 సంవత్సరానికి రెండవ విడత క్రింద రాష్ట్ర వాటాగా రూ. 70.935 లక్షలు, కేంద్ర వాటాగా రూ. 149.481 లక్షల పైకాన్ని 1985 జూన్‌లో విడుదల చేయటం జరిగింది. అంతేకాక 1985-86 సంవత్సరానికి మొదటి విడత క్రింద రాష్ట్ర వాటాగా రూ. 148.2165 లక్షలు, కేంద్ర వాటాగా రూ. 154.3245 లక్షలు, మొత్తం రు. 300.541 లక్షల పైకాన్ని కూడా విడుదల చేయటం జరిగింది.

ప్రస్తుత సంవత్సరంలో 1985 జూన్ వరకు రూ. 75.176 లక్షలు ఖర్చు అయింది.

శ్రీ సి. నర్సిరెడ్డి : డ్రాట్ ప్రోన్ ఏరియాల క్రింద ఖర్చుపెట్టిన డబ్బుతో పర్మనెంటు సొల్యూషను సాధించగలిగామా? డబ్బు ఖర్చుపెట్టి ఏమి సాధించారు?

శ్రీ కె. రామచంద్ర రావు : మొత్తం 10 అంశాలవారీగా ఈ 69 బ్లాకులలో చేయడం జరిగింది. దానికి కావలసిన వివరాలు నా దగ్గర ఉన్నాయి. అవి టేబులు మీద పెట్టమని అంటే పెడతాను లేక చదవమంటే చదువుతాను.

మిస్టరు స్పీకరు : టేబులు మీద పెట్టండి.

శ్రీ సి. నర్సిరెడ్డి : టేబులుమీద పెడతామని అన్నారు, బాగానే ఉంది. వర్షాభావానికి గురిఅవుతున్న జిల్లాలకు పర్మనెంటు సొల్యూషన్ కనిపెట్టారా, కనిపెడితే ఎక్కడెక్కడ వాటిని అమలులో పెట్టారు? దానివల్ల ఏఏ జిల్లాలకు లాభం కలిగింది.

శ్రీ కె. రామచంద్రరావు : వర్షపాతం తేవడానికి మన దగ్గిర పరికరాలు ఏమీ లేవు. 9.00 a.m

శ్రీ సి. నర్సిరెడ్డి : బోర్‌వెల్స్ పథకం చేపట్టడానికి ప్రయత్నం చేశారా? రైతులకు సహాయం చేశారా?

శ్రీ కె. రామచంద్రరావు : పది అంశాల క్రింద ఈ పథకం చేపట్టడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి : డ్రవుట్ ప్రోన్ ప్రాంతాలలో వర్షాలు ఉండడం లేదు. రైతులకు ఆదుకోవడానికి ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకోవాలి. బోర్‌వెల్స్ ఎక్కువ వేయడానికి స్పెషల్ స్కీమ్ వేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అటువంటి పథకం తీసుకున్నారా? రైతులకు లాభం కలిగిందా?

శ్రీ కె. రామచంద్రరావు : ఏ.పి.ఐ.డి.సి. బోర్‌వెల్స్ కార్యక్రమం అన్ని క్షామ ప్రాంతాలలో తీసుకోవడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోకూడా మైనర్ ఇరిగిషన్ కింద్ర తీసుకోడం జరిగింది. క్రిందటి ప్లాన్‌లో ఎక్కడా తీసుకోలేదు. ఇప్పుడు రు. 68.36 లక్షలు ఇచ్చి ఏ.పి.ఐ.డి.సి. క్రింద చేయడం జరిగింది.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు) : విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, బొబ్బిలి తాలూకాలలో కొన్ని ప్రాంతాలు క్రెడిషనల్లీ కరువు ప్రాంతాలుగా గుర్తించిన మాట వాస్తవమా? ఈ సంవత్సరం కరువు ప్రాంతంలో వాటిని చేర్చకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు : డ్రవుట్ ప్రాన్ ప్రాంతాలను కేంద్రం పంపించిన బృందం గుర్తిస్తుంది. అందులో విజయనగరం జిల్లాకు సంబంధించినవి ఏమీ లేవు.

డా॥ ఎ. బాలకృష్టయ్య (వనపర్తి) : కృష్ణానదీ జలాల నుంచి త్రాగే నీటిని సమకూర్చగలరా ?

శ్రీ కరణం రామచంద్రరావు : త్రాగే నీటికి సంబంధించి వేరే ప్రశ్న వేస్తే చెపుతాను.

శ్రీ బి. టి. పకీరప్ప (కళ్యాణ దుర్గం) : గత సంవత్సరం ముఖ్యమంత్రి 20 వేల బావులు త్రవ్వే పథకం తీసుకుంటామని చెప్పారు. దానికి డబ్బు కేటాయించారా? ఎప్పుడు ఆ పని మొదలుపెడతారు?

శ్రీ కె. రామచంద్రరావు : అది ఇరిగేషన్ బోర్‌వెల్స్‌కు సంబంధించిన ప్రశ్న. డబ్బు కేటాయించడం జరిగింది. త్వరలో తీసుకుంటారు.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి) : ఈ సంవత్సరం కేటాయించిన మొత్తాలలో అన్ని జిల్లాలకు సమానంగా కేటాయించారా ? లేక ప్రతి మూడు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కరువు వచ్చే అనంతపురం జిల్లాకు అదనంగా ఏమన్నా కేటాయించారా? వర్షాభావానికి గురయ్యే అనంతపురం జిల్లాకు ఏటి వనరుల నుంచి నీరు తీసుకురావడానికి ప్రభుత్వం ఏమన్నా ఆలోచించి అమలు చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు : డ్రవుట్ ప్రాన్ ఏరియాలో ప్రతి తాలూకాకు రూ. 10 లక్షల చొప్పున—కేంద్రం, రాష్ట్రప్రభుత్వం చెరో 50 శాతం చొప్పున తీసుకోవడం జరుగుతున్నది. అనంతపురం జిల్లాలో కూడా ప్రతి తాలూకాకు రూ. 10 లక్షల చొప్పున తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటయ్య (కొడెంగల్) : 20 వేల బావులు తీసుకోవడం విషయం ముఖ్యమంత్రి చెప్పారు - అది ఏమయింది?

శ్రీ కె. రామచంద్రరావు ; అది ఇరిగేషన్‌కు సంబంధించిన పథకము.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి : ఏఏ జిల్లాలలో గ్రౌండ్ వాటర్ సర్వే జరిగింది? ఎక్కడెక్కడ నీరు రావడానికి అవకాశం ఉంది; గ్రౌండ్ వాటర్ పంట పొలాలకు ఉపయోగపడే అవకాశం ఉందా?

శ్రీ కె. రామచంద్రరావు : డ్రవుట్ ప్రోన్ ఏరియాలో 60 బ్లాకులలో అండర్ గ్రౌండ్ వాటర్ సర్వే చేయడం జరిగింది. దానికి డబ్బు కేటాయింపు జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి : డ్రవుట్ ప్రాన్ ఏరియా క్రింద కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది - రాష్ట్ర ప్రభుత్వం దానికి మ్యాచింగ్‌గా ఇస్తుంది. ఖర్చుపెట్టే విధానాలు చాలా తప్పుడు విధానాలు అమలు చేస్తున్నారు. లిఫ్టు ఇరిగేషన్ క్రింద ఉన్న డబ్బును ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు యిచ్చి ఖర్చు వ్రాసిపెట్టారు - ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదు - ఖర్చు వ్రాసుకున్నారు. అలాగే ఫారెస్టు డిపార్టుమెంట్‌కు ఎఫారెస్టేషన్ క్రింద డబ్బు ఇచ్చారు - డబ్బు కేటాయించడంతోనే ఖర్చు అయినట్లు వ్రాసుకుంటున్నారు.

శ్రీ కె. రామచంద్రరావు : వారి సూచన దృష్టిలో పెట్టుకుని అన్నీ పరిశీలించడం జరుగుతుంది. నెషనల్ ఏవరేజి 72.8 ఉంటే 77.2 శాతం మనం ఖర్చు పెట్టడం జరిగిందని తెలిసింది.

శ్రీ సి. నర్సిరెడ్డి : ఫిజికల్ టార్గెట్స్ ఏమి ఎచీవ్ చేశారు?

శ్రీ కె. రామచంద్రరావు : ఆరవ ప్రణాళికలో జరిగిన ఫిజికల్ టార్గెట్స్ ఉన్నాయి. చదవమంటే చదువుతాను లేదా టేబిల్ మీద పెట్టమంటే పెడతాను. వారి సూచన దృష్టిలో పెట్టుకుని మరొకసారి పరిశీలన చేయడం జరుగుతుంది.

డా॥ ఎమ్. వి. మైసూరారెడ్డి (కమలాపురం) : మంత్రి వర్షం కురిపించడానికి మెషినరి లేవు అన్నారు. వర్షాభావం ఉన్న కరువు ప్రాంతాలు ప్రకటించారు.

ఈ కరువు పీడిత ప్రాంతాలకు విముక్తి కలిగించడానికి నదీజలాలు తరలించే అవకాశం ఉందా?

మిస్టర్ స్పీకర్ : సెపరేట్ క్వశ్చన్ అడగండి దానికి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : ఎన్.ఆర్.ఇ.పి. నిధులు మంజూరు చేసిన స్టేట్ మెంట్ నా దగ్గర ఉంది—వెస్టు గోదావరికి రు. 94 లక్షలు కృష్ణకు రు. 84 లక్షలు గుంటూరుకు రు. 99 లక్షలు చిత్తూరుకు రు. 45 లక్షలు, అనంతపూర్‌కు రు. 42 లక్షలు, కర్నూలుకు రు. 42 లక్షలు ఇచ్చారు. వేటిని బట్టి, ఏ ప్రాతిపదిక మీద ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నది? రాయలసీమకు ఎందుకు తక్కువ కేటాయించారు?

శ్రీ కె. రామచంద్రారావు : ఎన్.ఆర్.ఇ.పి. క్రింద లేబర్ కంపొనెంట్ ఫిగర్స్ తెప్పించుకుని, ఆ బేసిస్ పైన కేటాయించడం జరుగుతున్నది.

Mr. Speaker : Question No. 146 (*1161) postponed at the request of the Member.

## ALLOWANCES TO HOME GUARDS

147—

*818—Q.— Sri P. Janardhana Reddy (Khairthabad) :— Will the Minister for Home be pleased to State :

(a) the salaries and allowances paid to Home Guards in our State ;

(b) whether uniforms are supplied to them ; and

(c) the reasons for not paying salaries to Home Guards on par with other State Governments of our Neighbourhood ?

హోంగార్డులు స్వచ్ఛంద సేవకులు గాబట్టి వారికి ఎట్టి జీతంగాని చెల్లించడం లేదు. అయితే, రోజుకు హోంగార్డు ఒక్కొక్కరికి రూ. 8/- ల చొప్పున డ్యూటీ భత్యం చెల్లిస్తున్నారు. హోంగార్డులు విధి నిర్వహణార్థం 8 కిలోమీటర్ల కంటె ఎక్కువ దూరం ప్రయాణించినపుడు ప్రభుత్వ ఉద్యోగులవలెనే వారు కూడా ప్రయాణ భత్యం, దినసరి భత్యానికి హక్కు కలిగి ఉంటారు. ఒక్కొక్క హోంగార్డుకు వారానికి ఒక రూపాయి వంతున వాషింగ్ భత్యం యిస్తున్నారు. ఒకటిన్నర

గంటల నుండి రెండున్నర గంటలపాటు చేసిన ఒక్కొక్క పెరేడుకు రూ. 3-50, అట్టి రెండు పెరేడ్లకు అయితే రూ. 7/- ల వంతున పెరేడు భత్యం కూడా చెల్లిస్తున్నారు.

అవునండి.

హోంగార్డులు స్వచ్ఛంధ సేవకులు కాబట్టి వారికి ఎట్టి జీతంగాని చెల్లించడం లేదు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో కూడా ఎట్టి జీతాలు చెల్లించిడంలేదు.

శ్రీ వి. జనార్ధనరెడ్డి : మినిస్టరుగారు చెప్పిన దానిలో వారు వాలంటరీగా పని చేస్తున్నారన్నారు. వారికి రోజుకు రూ. 8లు యిస్తున్నాం అన్నారు. హోమ్ గార్డ్స్ హైదరాబాదునగరంలో ఉదయం గం. 6 నుంచి సాయంత్రం 6 గం. లు వరకు పనిచేస్తున్నారు. అందులో చాలామంది నిరుద్యోగ యువకులే పనిచేస్తున్నారు. మహారాష్ట్రలో, గుజరాత్‌లో రూ. 480లు దాకా జీతాలు యిస్తున్నారు. మన ప్రభుత్వం కూడా అదేవిధంగా యివ్వాలని కోరుతున్నాను. వారిని దినమంతా బాండెడ్ లేబర్ మాదిరిగా పనిచేయిస్తున్నారు. వారికేమైనా జీతాలు యెక్కువ చేస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు : గుజరాత్‌లోకాని యితర రాష్ట్రాలలో కాని హోమ్ గార్డ్సుకు నెలవారీ జీతాలు లేవు. వారికి అన్ని రాష్ట్రాలలో రోజుకు రూ. 8లు మాత్రమే యిస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు అన్ని రాష్ట్రాలరు వారికి రోజుకు రూ. 15 యివ్వడమనేది పరిశీలించమని ఒక డైరెక్షన్ యిచ్చింది. అది మన రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ వి. జనార్ధనరెడ్డి : వేరే రాష్ట్రాలలో యిస్తే మంత్రిగారు యీ రాష్ట్రంలో కూడా యిస్తారా?

శ్రీ పి. నాగేశ్వరరావు : అధ్యక్షా, యెక్కడా యివ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు వివరాలు వేరే రాష్ట్రాల నుంచి తెప్పించుకోండి.

శ్రీ వి. నాగేశ్వరరావు : నేను తెప్పించుకున్నాను. ఎక్కడా కూడా జీతాలు యిప్పడం లేదు. అయితే ఒకటి ఉంది. సెంట్రల్ గవర్నమెంటు నుంచి వారికి యిచ్చేది పెంచమని ఒక డైరెక్షన్ ఉంది. గౌరవ సభ్యులు యితర రాష్ట్రాలలో జీతాలు యిస్తున్నారని అంటున్నారు. అది తెప్పించుకొని పరిశీలన చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) : హోమ్‌గార్డ్సును రిక్రూట్ చేసుకొనేప్పుడు గవర్నమెంటు ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చింది. ఏమని అంటే పోలీసు సిబ్బంది

పోస్టులు భర్తీ చేసుకొనేప్పుడు హోమ్‌గార్డ్సుకు ప్రిఫరెన్స్ యివ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కాని ఆచరణలో అటువంటి ప్రిఫరెన్స్ యివ్వటం జరగడం వారెవరిని తీసికోకుండా డైరెక్టు రిక్రూట్‌మెంట్ పేరుతో హోమ్‌గార్డ్సుగా పనిచేయని వారిని తీసికుంటున్నారు. మీరిచ్చిన ప్రకటనకు అనుకూలంగా భర్తీచేసుకోవడానికి హోమ్‌గార్డ్సుకు ప్రాధాన్యత యిస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు : కానిస్టేబుల్స్ పోస్టులు సెలక్షన్ విషయంలో హోమ్ గార్డ్సుకు ప్రిఫరన్స్ యిస్తామని ప్రకటనచేసిన మాట వాస్తవమే. ఈ కానిస్టేబుల్స్ పోస్టులు సెలక్షన్ విషయంలో వారి చెస్టు, వెయిట్ యివన్నీ చూసినతర్వాత అర్హులైన హోమ్‌గార్డ్సుకు ప్రిఫరెన్స్ యిచ్చినతర్వాతనే ఫ్రెష్ రిక్రూట్‌మెంట్స్ జరుగుతున్నాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మొత్తం రాష్ట్రంలో హోమ్‌గార్డ్సు సంఖ్య యెంత? వారిమీద సంవత్సరానికి మొత్తం యెంత ఖర్చు పెడుతున్నారు? వీరిచేత ప్రతిరోజూ పనిచేయించుకుంటున్నారు. వారికి జీతభత్యాలు పెంచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు : 11,730 హోమ్‌గార్డు పోస్టులు ఉన్నాయి. అందులో 11,694 పోస్టులు పూర్తిచేయడం జరిగింది. ఒక్కొక్క హోమ్‌గార్డుకు సాలీనా రూ. 770లు ఖర్చు అవుతున్నది. దీనివల్ల సాలీనా మొత్తం హోమ్‌గార్డులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 1 కోటి లక్షలు వెచ్చిస్తున్నది.

శ్రీ హెచ్.బి. నరసేగౌడ్ (మడకసిర) : ఈ రిక్రూట్‌మెంట్ విషయంలో రిజర్వేషన్ పాటించడంలేదని యెక్కువగా విమర్శలు వస్తున్నాయి. ఆ విధంగా జరిపించకపోతే యిక మీదట ఆ రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్ పాటిస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు : అటువంటి విమర్శలు యేమీలేవు. ఒకవేళ అటువంటివి వస్తే వాటిని తప్పకుండా రెక్టిఫై చేస్తాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ; ఇప్పుడు రాష్ట్రంలో యెంతమంది హోమ్ గార్డ్సు ఉన్నారు? వారిచే రోజుకు యెన్ని గంటలు పనిచేయిస్తున్నారు? అట్లాగే మిత్రులు వ్యక్తపరచినట్లు జిల్లాల్లో జరిగేటటువంటి రిక్రూట్‌మెంటుతో స్పష్టంగా యింత పర్సంటేజ్ పెట్టి ఎక్స్‌క్లూజీవ్లీ టు ది హోమ్‌గార్డ్సు అని యేదైనా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. నాగేశ్వర రావు : హోమ్‌గార్డ్సుకు రోజుకు 8 గంటలు పని చేయిస్తున్నాము. వారికి రోజుకు రు. 8 లు యిస్తున్నాము. వారిలో అర్హులైన వారికి కానిస్టేబుల్స్ ఉద్యోగాల విషయంలో ప్రిఫరెన్స్ యిచ్చిన తర్వాతనే మిగిలిన వారిని తీసుకుంటున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ఈ అర్హులైన హోమ్‌గార్డ్సుకు యీ రిజర్వేషన్ 5 పర్సెంట్ అని లేక 10 పర్సెంట్ అని పెట్టి ఆ ప్రకారం వారికి యిమ్మని జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు యెందుచేతనంటే ఆ జిల్లాలోనే యీ రిక్రూట్‌మెంట్ జరుగుతుంది కాబట్టి వారికి స్పెషిఫిక్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యిస్తారా? Make it 5% or 10% and there should be specific reservations because it will be an incentive to the youngsters to come into the streamline.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ఈ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు చెస్ట్, వెయిట్ యివన్నీ కావాలన్నారు. దీనికి బ్రైన్ అవసరం లేదా?

శ్రీ వి. నాగేశ్వరరావు : కొన్ని ఉద్యోగాలకు బ్రైన్ అవసరం లేదు.

## SEPARATE DIRECTORATE FOR SETWIN

148—

*1184- Q — Sri T. Seetharam (Amadalavalasa) :— Will the Minister for Small Scale Industries, Textiles, Commerce and Marketing be pleased to State :

(a) whether there is any proposal to establish a separate Directorate to the organisations like SETWIN, SETVIZ etc.; and

(b) if so, the steps taken so far?

లేదండి.

ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్) : ఈ సెట్విన్ సంస్థలో పని చేస్తున్నటువంటి ఉద్యోగస్థులకు గవర్నమెంటు స్కేల్స్ యింప్లిమెంట్ చేయాలని అనుకున్నారు. అక్కడ డబ్బు లేదని గత సంవత్సరం నుంచి పెండింగులో ఉంది. కాబట్టి యిప్పుడు వారికి గవర్నమెంటు స్కేల్స్‌ను వర్తింప చేస్తారా ? ఎప్పుడు వర్తింప చేస్తారు?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అది పరిశీలిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ : దీని అడ్మినిస్ట్రేషన్ రూపం మెట్లా ఉంది? ఇప్పుడు దీనికి ప్రత్యేకంగా డైరెక్టరేట్ చేసే ఆలోచనలేదని అన్నారు. దీనిలో విద్యాధికులైన నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడానికి చేపట్టిన ఈ పథకంలో, స్థానికులలో యిటువంటి పనికి ఆప్షన్ యిచ్చినటువంటి వారికి అందులో ఉద్యోగం దొరకడం లేదు. పైగా వారి ఉద్యోగ భద్రతకు ఏ రకమైన హామీ లేదని పిర్యాదులు వచ్చినాయి. అటువంటి నష్టాలు లేకుండా మీరు తీసుకుంటున్న చర్యలు యేమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : నిరుద్యోగులయిన యువకులకు సొసైటీ ఫర్ ట్రయినింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ యాక్టివిటీస్ క్రింద ఈ ప్రోగ్రాం యేర్పాటు చేసినాము. వారికి 6 నెలల నుంచి 12 నెలల వరకు రూ. 50 లు నుండి రూ. 150 లు వరకు స్టయిపెండ్ ఇచ్చి వారి అర్హతను బట్టి ట్రియినింగ్ ఇవ్వడం, జరుగుతుంది. ట్రియినింగ్ ప్రోగ్రాం యేర్పాటు అయిన తర్వాత ప్రభుత్వ అనుబంధ సంస్థలలో కాని. ప్రయివేటు సంస్థలలో కాని అవకాశం ఉన్నప్పుడు ఉద్యోగాలలో వారు నేరుగా చేరవచ్చునని ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ : నా ప్రశ్నకు జవాబు యివ్వకుండా ఆపివేశారు.

Mr. Speaker : In fact, the question is for establishing a separate directorate and he has answered it.

శ్రీ ఎం. ఓంకార్ : యిది యిరెలెవెంట్ ప్రశ్న కాదు కదా. ఆ రకంగా సప్లిమెంటరీస్ లేకపోతే సప్లిమెంటరీ యొక్క ఉద్దేశ్యం యేమిటి?

Mr. Speaker : It should be connected with the main question.

శ్రీ ఎం. ఓంకార్ : డైరక్టరేట్ అనేది ఆడ్మినిస్ట్రేషన్ కోసం. అటువంటి అడ్మినిస్ట్రేషన్ లేనప్పుడు దానికి ఆల్టరేషన్ యేమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా! కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో 23 జిల్లాలో ప్రతిజిల్లాల్లోను యీ సంస్థలు ఉంటున్నాయి. 10వ తరగతి పాస్ అయిన నిరుద్యోగులకు శిక్షణ యివ్వడానికి కావలసిన మార్జిన్ మనీ యిచ్చి స్వశక్తి పైన యిండస్ట్రీస్ యేర్పాటు చేసుకోడానికి యీ ప్రతిపాదన చేపట్టి తద్వారా 1984-1985 సంవత్సరములో 4,202 మందికి ట్రయినింగ్ ఇస్తే 2,865 మందికి ఉద్యోగాలు యివ్వడం కూడా జరిగింది. ప్రతి జిల్లా స్థాయిలో యీ కార్యక్రమం దశలలో జరుగుతూ ఉంది. దీనికి ఒక కమిటీ ఉంది. జిల్లా కలక్టర్ ప్రాజక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఏ. జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ ఈ సంస్థకు సంబంధించిన ఈ నలుగురు

కలిసి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి అర్హతలను నిర్ణయించి ట్రైయినింగ్ యివ్వడం స్వయంగా ప్రారంచే సందర్భంలో మార్జిన్ మనీ కూడా 20 పర్సెంట్ యిస్తున్నప్పుడు ...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగస్థులకు గవర్నమెంట్ స్కేల్స్ యివ్వాలని గవర్నమెంటు ఆర్డర్ జి.ఒ. యిచ్చింది. కాని ఆ సంస్థలో డబ్బు లేదని వారికి జీతాలు యివ్వడం లేదు. ఇప్పుడు వారికి త్వరగా జీతాలు యివ్వడానికి చర్య తీసుకుంటారా? ఎప్పుడు తీసుకుంటారు? పరిశీలన చేస్తామని జవాబు యేమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : కేంద్రప్రభుత్వం నుంచి నిధులు రావలసిఉంది. వారి యిబ్బందులు గురించి అన్ని విషయాలలో ప్రభుత్వం యిప్పటికీ పరిశీలిస్తున్నది. తప్పకుండా పరిష్కారానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఆర్డర్ జి. ఓ. యిచ్చినారు. దీనిని యెప్పుడు యింప్లిమెంటు చేస్తారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇదివరలో కేంద్రం నుంచి నిధులు కావలసినంతరాని కారణంచేత ఆలస్యం జరిగింది. దీనిని సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తాము.

## SPINNING MILLS IN THE STATE

149—

*775-Q-Sri V. Narayana Rao (Sirpur) :- Will the Minister fo Small Scale Industries, Textiles, Commerce and Marketing ber pleased to state :

(a) the number of Spinning Mills in the co-operative and private sectors respectively in the State;

(b) whether the Government have decided to establish some more spinning mills in co-operative sector;

(c) if so, the places where they will be established; and

(d) the number of persons to whom employment can be provided through them ?

చిన్నతరహా పరిశ్రమలు, జవుళి, వాణిజ్య, మార్కెటింగ్‌శాఖా మంత్రి : శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి

సహకార రంగంలో 7 స్పిన్నింగు మిల్లులు ఉన్నాయి. ప్రయివేటు రంగంలోను, పబ్లిక్ నేషనల్ టెక్స్టైలు కార్పొరేషను వంటి పబ్లికు రంగంలోను 38 స్పిన్నింగు మిల్లులు ఉన్నాయి.

అవునండీ.

కర్నూలు జిల్లా నంద్యాలలో ఒకటి, ప్రకాశం జిల్లా ఇంకొల్లులో మరొకటి మొత్తం రెండు సహకార స్పిన్నింగు మిల్లులు ఏర్పాటు అవుతున్నాయి.

వీటిలో ఒక్కొక్క దానిలో సగటున 600 మందికి ఉపాధి కల్పించవచ్చును.

శ్రీ వి. నారాయణరావు : యీనాడు ప్రత్తి అధికంగా పండించే మన రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలేక, సమరు ఖర్చుకాక రైతు దివాళాతీస్తున్నాడు. ఈనాడు మన మంత్రిగారు చెప్పిన సంఖ్యచూస్తే మన పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం యేదైతే ఉందో, యీనాడు సహకార రంగంలో అయితేనేమి, ప్రయివేటురంగంలో అయితేనేమి వేలాదిమంది నిరుద్యోగులకు పనులు కల్పించేందుకు అవకాశాలు ఉన్నాయి కదా, అటువంటప్పుడు ప్రత్తి యెక్కువ పర్సెంటు ఖర్చు అయ్యేందుకు వీలు ఉంది కదా, యిటువంటి చాలా కొద్దిపాటి పరిశ్రమలు పెట్టడమే దీనికి సమాధానం. ఇంకా అదనంగా పరిశ్రమలను యీసారి నూలు మిల్లులను స్థాపిస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ప్రత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, చేనేత కార్మికులకు కావలసిన నూలును యిక్కడనే లభ్యం అయ్యేటటువంటి సందర్భాలు దృష్టిలో ఉంచుకొని యిదివరకే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం 7వ ప్రణాళికతో సత్యవీడు, ఉరవకొండ, సిరిసిల్ల, వరంగల్లు ప్రాంతాలలో యీ మిల్లులను ప్రారంభించాలనే ఆలోచనలో ఉండడం, కేంద్ర ప్రభుత్వాన్ని అడగటం జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీస్, గవర్నమెంటు టెక్స్టైల్స్ కమిషనర్ నుంచి మనకు అనుమతి రావాలి. వారి సర్వే పూర్తిఅయి, వారు అనుమతి యిచ్చే సందర్భంలో యెక్కువ స్పిన్నింగ్ మిల్లులను ప్రారంభించాలనే ఆలోచన యీ ప్రభుత్వానికి ఉంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : స్పిన్నింగ్ మిల్లులు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజక్టులను అన్నికూడ కేంద్రప్రభుత్వం విస్మరించిందని, ముఖ్యంగా యేదైనా శాంక్షన్వస్తే వాటికి ఫైనాన్స్ ఐ.డి.బి.ఏ. ద్వారా మిగిలిన యిన్స్టిట్యూషన్స్ ద్వారా కాని ఫైనాన్స్ చేయడంలో వారు అశ్రద్ధ చేస్తున్నారనే విషయంలో ఆందోళన చెందుతున్నారు. దీనికి మంత్రిగారు సమాధానం చెబుతారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : టెక్స్‌టైల్స్ కమీషనర్ వగైరా ద్వారా క్లియరెన్స్ వచ్చిన తర్వాత లైసెన్స్ ఇష్యూ చేసినతర్వాత మాత్రమే ఐ.డి.బి.ఐ. వగైరా సంస్థలను ఫైనాన్స్ కోరడం జరుగుతోంది. ఇదివరలో ముఖ్యమంత్రిగారు కూడా 2,3 పర్యాయాలు యీ విషయంలో వత్తిడి తీసుకువచ్చి నాణ్యమైన నూలు మిల్లులను ప్రారంభించడానికి అనుమతి మంజూరు కావాలనేది కోరినారు. అది పరిశీలనలో ఉంది. కేంద్ర ప్రభుత్వం అనుమతి లభ్యంఅయితే తప్ప మనము ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్స్ అప్రోచ్ అయ్యే పరిస్థితి ఉండదు.

శ్రీ పి. వెంకటపతి : ఈ సహకార నూలు మిల్లులు యేవైతే ఉన్నాయో అవి మూతపడే దశలో ఉన్నాయా? ఎన్ని మిల్లులు లాభాలతో నడుస్తున్నాయి? ఎన్ని మిల్లులు నష్టాలతో నడుస్తున్నాయి? సత్తెనపల్లి సహకార నూలు మిల్లు సిలోన్ కాందిశీకుల పేర్లుపెట్టి, వారికోసం ప్రధానంగా యేర్పాటు చేసినప్పటికీ వారికి యెట్టి సదుపాయాలు లేకుండా నివాస గృహాలు పగిలిపోయి, విద్యుత్ సౌకర్యం లేకుండా తీవ్రమైన బాధలకు గురిఅయి అనేక సమస్యలకు కారణం అవుతున్నది. దీనిని యే విధంగా పరిష్కారం చేస్తారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇదివరలో నెల్లూరులో కొన్ని మిల్లులు మోడ్రేషన్ యాక్టివిటీస్ మరికొన్ని కారణాలవల్ల మూతపడి ఉండే సందర్భాలు ఉన్నాయి. పోయిన సంవత్సరం దీనిని పునరుద్ధరించడం జరిగింది. ప్రస్తుతం సహకారపరిధిలో ఉన్న అన్ని స్పిన్నింగ్‌మిల్స్ సక్రమంగా పనిచేస్తున్నాయి. 1984-85లో 8 గంటల షిఫ్టింగ్‌తో 50 నుండి 60 గ్రాములు దారంతీసే పరిస్థితి ఉంటే యీనాడు 1885-86కు 70 నుంచి 77 గ్రాములు ఉత్పత్తి శక్తిని పెంచడం జరిగింది. ఈ విధంగా పోయిన రెండు నెలల్లో ఒక మిల్లు గుంతకల్లులో దాదాపు రూ. 1 లక్ష, 92 వేలు ఆదాయాన్ని, జూలైలో రూ. రూ. 3 లక్షల ఆదాయాన్ని సంపాదించింది. ఆదిలాబాద్‌లో ఈ మిల్లు రూ. 3.94 లక్షలు ఆదాయాన్ని సంపాదించింది. ఈ విధంగా ప్రతి నూలు మిల్లులు గత రెండు నెలల నుంచి లాభసాటిగా నడుస్తున్నాయి. ఏ మిల్లు స్థంభించి పోయిన పరిస్థితి లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) : రామగుండంలో అంతర్గామ్ స్పిన్నింగ్ మిల్లు ఉంది. బర్మా కాందిశీకులు కొరకు యీమిల్లును స్థాపించినారు. అది లాకౌట్‌లో ఉంది. అది మంత్రిగారికి తెలుసు. అయితే దీనిని పూర్తిగా ప్రయివేటు వారికి అమ్మే ఆలోచన ఉందా? లేకపోతే దానికి ప్రత్యమ్నాయ యేర్పాట్లు యేమైనా చేస్తున్నారా? దానిని రీయినిస్టేట్ చేస్తారా? ఎప్పుడు చేస్తారు? ఎందుచేతనంటే యెంతోమంది కాందిశీకులు అన్నంలేక చచ్చిపోయే పరిస్థితి ఉంది?

దీనిని గురించి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : సహకార రంగం పరిధిలో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ప్రతి మిల్లుకూడా పనిచేస్తోంది. ఏదీ స్తంభించిపోలేదు. నెషనల్ టెక్స్టైల్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌వారి ఆధ్వర్యంలోను, ప్రయివేటు యాజ మాన్యంలోఉన్న మిల్లు యేదైనా కాందిశీకులకుకాని లేక యే కారణాలవల్ల యేర్పాటు చేసినా ప్రభుత్వం వాటికి తగిన శ్రద్ధతీసికొని పరిష్కార మార్గాన్ని ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. రంగారెడ్డి (సగిరి) : చిత్తూరు జిల్లాలో సహకార రంగంలో యెన్ని మిల్లులు ఉన్నాయి? సత్యవేడులోఉన్న మిల్లు యింకా ఉత్పత్తి ప్రారంభించకపోవ డానికి కారణం యేమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : స్టేట్ గవర్నమెంటుకు చెందిన సహకార మిల్లులు యేవీ లాకౌట్‌లో లేవు. ప్రతి మిల్లు పనిచేస్తున్నది. 7 స్పిన్నింగ్‌మిల్స్ ఉన్నాయి. ఈ 7 మిల్స్ లాభసాటిగా ఉన్నాయి. ఇవి సమర్థవంతంగా పనిచేయ డానికి టెక్నోకాట్స్‌ను ఎం.డి.గా వేస్తున్నాము. ప్రయివేటు మిల్స్ విషయం అడిగిన దానికి నా దగ్గరఉన్న సమాచారం ప్రకారం ప్రయివేటుమిల్స్ 38 ఉన్నాయి. ఏ ఏ జిల్లాలో యెన్ని ఉన్నాయనేది వేరే ప్రశ్నవేస్తే చెబుతాను.

శ్రీ ఆర్. రంగారెడ్డి : సత్యవేడులో నూలు మిల్లుల గురించి 7వ ప్రణాళికలో చేర్చడానికి మీరు చేపడుతున్న కార్యక్రమం ఏమిటి? సత్యవేడులో ఆ మిల్లు స్థాపించ
9.30 a.m డానికి 7వ ప్రణాళికలో ఆలోచన ప్రభుత్వానికి ఉందని చెబుతున్నారు. కాబట్టి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : దాదాపు ఆ మిల్లులో 250 స్పిండిల్స్‌కు రెండు లక్షల రూపాయలు కావాలి. ఆ కార్యక్రమము చేపట్టడానికి ఉన్నటువంటి ఆర్థిక సదుపాయం చూసుకుని ప్రారంభించడానికి కావలసినటువంటి వనర్లు చూసుకుని దాని గురించి ఎంతవరకు ప్రయత్నం చేయాలో ఆ ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను.

శ్రీ వి. నరసింహరావు (కొత్తూరు) : శ్రీకాకుళం జిల్లాలో నర్సంపేటలో సహకార టెక్సటయిల్ మిల్లు దయచేసి మంత్రిగారు ఎప్పుడు ప్రారంభిస్తారో చెబుతారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : అది వీవింగు మిల్లు.

శ్రీ జి మల్లేశ్ (అసిఫాబాద్) : రామగుండంలో అంతర్‌గాం స్పినింగ్ మిల్లు ఉన్న మాట వాస్తవమేనా? ఐందు జరిగి మూడు మాసాలైన మాట నిజమేనా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : లాకౌట్‌లో ఉంది. దాని విషయం పరిశీలన చేస్తున్నాము. సాధ్యమైనంత త్వరలో ఆ మిల్లు తెరిపించుతాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : తూర్పు గోదావరి జిల్లాలో పీవన్సు ఎక్కువగా ఉన్న గ్రామము అమలాపురంలో స్పిన్నింగు మిల్లు స్థాపించడానికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మూడు సంవత్సరముల క్రిందట ప్రపోజల్సు పంపించారు. ఏడవ ప్రణాళికలో స్థాపించదానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : అట్లాంటి ప్రతిపాదనలు ఉంటే ఆ మిల్లు స్థాపించడానికి ప్రయత్నం చేస్తాము.

## COPPER ORE DEPOSITS AT MAILARAM

150—

*988- Q — Sarvasri Ch. Vidyasagar Rao and A. Narendra (Himayatnagar) : Will the Minister for Mines be pleased to State :

(a) whether it is a fact that the State Mining Corporation, jointly with the Bharat Gold Mines Ltd., has spent about Rs. 96 lakhs to obtain copper concentrate from Mailaram Copper ore deposits in the agency areas of Khammam District ;

(b) whether it is also a fact that inspite of spending huge amounts nothing has been materialised so far; and

(c) if so, the reasons therefor ?

గనుల, భూగర్భ శాఖామాత్యులు : శ్రీ ఓ. సత్యనారాయణ.

అవునండి. ఖమ్మం జిల్లాలో మైలారం వద్ద భారత్ గోల్డుమైన్స్ లిమిటెడ్ సాంకేతిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌వారు గని త్రవ్వకాలు జరిపి కాపర్ కాన్సెంట్రేట్ తీసేందుకుగాను ఒక ప్రాజెక్టును చేపట్టారు. వారు ఆ ప్రాజెక్టు కోసం రూ. 220 లక్షలు పెట్టుబడి పెట్టారు.

లేదండి.

ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : కాపర్ కాన్సెంట్రేట్‌ను తీసేందుకు కార్యక్రమము జరుగుతున్నదని మంత్రిగారు తమ సమాధానములో చెప్పారు. ఎంత కాపర్ కాన్సెంట్రేట్‌ను వెలికి తీశారు?

శ్రీ డి. సత్యనారాయణ : యిప్పటికే ఆ కార్యక్రమము జరుగుతున్నది. 200 టన్నులు వెలికి తీశారు.

Mr Speaker: Now the Question Hour is over We will take up the postponed questions.

## LAW OFFICERS

123—

*1093—Q — Sri P Chandrasekhar (Mahaboobnagar) :— Will the Minister for Law and Courts be pleased to State :

(a) the number of posts of Law Officers that are vacant now in the State; and

(b) the time by which they are going to be filled up?

న్యాయ మరియు న్యాయస్థాన శాఖామాత్యులు : శ్రీ జి. రాజేశంగౌడు.

రాష్ట్రంలో ప్రస్తుతం 109 న్యాయాధికారుల పదవులు ఖాళీగా వున్నాయి.

ఆ ఖాళీలను క్రమేణా భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ : మంత్రిగారి సమాధానములో 109 పోస్టులు ఖాళీగా ఉన్నవని చెప్పారు. టరము అయిపోయి కంటిన్యూ అవుతున్న పోస్టులా లేక అదనంగా ఈ 109 పోస్టులు వచ్చినవా మంత్రిగారు క్లియరుగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. రాజేశం గౌడు : ఖాళీలు అంటే ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్స్ రూల్సు అండర్ 8-డి క్రింద పాత ఆఫీసర్సు కంటిన్యూ అవుతున్నారు. మంచి ఆఫీసర్సును, మంచి కేరక్టరు ఉన్నవారిని గురించి ప్రస్తుతం పరిశీలనలో ఉంది. యిందులో రిజర్వేషను కూడా పాటించడం జరుగుతున్నది. త్వరలోనే నియమించడం జరుగుతుందిఅని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ : డిస్ట్రిక్టు జడ్జెస్ నుంచి, డిస్ట్రిక్టు కలెక్టర్సు నుంచి ప్రపోజల్సు ఆలస్యంగా వచ్చినమాట వాస్తవమేనా? మీరు యిచ్చిన డేట్ తరువాత మూడు నాలుగునెలలకు పంపుతున్నమాట వాస్తవమేనా? వారు ప్రపోజలు పంపాలి అంటే మార్చిలో కావలసి ఉంటే ఏ జనవరిలోనో ప్రారంభిస్తే సరియైన టైముకు పంపగలుగుతారు. అట్లా కాకుండా మార్చిలో కావలసిఉంటే వారు ఏ ఏప్రిల్‌లోనో

మొదలుపెట్టి మూడు నెలలు తరువాత ప్రపోజలు పంపితే ఇన్‌జస్టిస్ జరగదా? క్రొత్త వారు వస్తారుకదా యని పాతవారు ఇంటరెస్టుగా పనిచేయకపోయేటప్పటికి ప్రజలకు ఇన్‌జస్టిస్ జరిగేందుకు అస్కారం ఉండదా?

శ్రీ జి. రాజేశం గౌడు : కలెక్టర్సు ఆలస్యంగా ప్రపోజల్సు పంపించినమాట వాస్తవమే. విసీస్, యస్‌టీస్‌కు స్థానము కల్పించాలని వారి రిజర్వేషన్ ఫాలో అవ్వాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము పరిశీస్తున్నది. త్వరలోనే వారిని నియమించడం జరుగుతుంది. ఆలస్యంగా పంపిన కలెక్టర్సుమీద ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర : లా ఆఫీసర్సు పోస్టుస్ ఎంతకాలమునుంచి ఖాళీగాఉన్నవి? ఇంతవరకు ఫిల్‌అప్ చేయకుండా జాప్యము చేయడానికి గల కారణాలు ఏమిటి? మంచి ఆఫీసర్సును మంచి కేరక్టరు ఉన్న ఆఫీసర్సును సెలక్టు చేస్తున్నామని అంటున్నారు, మంచి అంటే ఏమిటి?

శ్రీ శ్రీపాదరావు (మంథని) : ఎనిమిది జిల్లాలలో జడ్జిలు నియామకం జరుగలేదు....

మిస్టర్ స్పీకరు : ఇది లా ఆఫిసర్సుకు సంబంధిన ప్రశ్న. గవర్నమెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్సు, ఎసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్సు, వీరికి సంబంధించినటువంటి ప్రశ్న కాబట్టి సభ్యులు వేరే ప్రశ్న వేయండి.

గౌరవ సభ్యులు : లా ఆఫీసర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంత్రిగారు మంచి ఆఫీసర్సును చూసి సెలక్టు చేసే పరిశీలన చేస్తున్నామని చెబుతున్నారు. డిస్ట్రిక్టు జడ్జిలుడిస్ట్రిక్టుకలెక్టర్సు పంపించినతరువాత మంచిఆఫీసర్సును మీరుసెలక్టు చేస్తున్నామని అంటే మీ దగ్గర మంచి వారు అని తెలియచేసే మెషినరీ ఏదైనా ఉందా? డిస్ట్రిక్టు కలెక్టర్సు నుంచి డిస్ట్రిక్టు జడ్జిస్ నుంచి పానెల్ వచ్చిన తరువాత ఫిలప్ చేయడానికి యింకా ఆలస్యము ఏమిటి?

శ్రీ జి. రాజేశం గౌడు : జిల్లా కలెక్టర్సు, డిస్ట్రిక్టు జడ్జిలు మాకు పానెలు పంపడం జరుగుతుంది. మేము వాటిని పరిశీలించి మంచి ఆఫీసర్సును నియమించడం కోసము పరిశీలన చేస్తాము. తరువాత రిజర్వేషన్స్ పాటించడములో కూడా కొంత ఆలస్యము జరుగుతున్నది.

శ్రీ మహ్మద్ రజబ్ అలి (సుజాతానగర్) : కొన్ని జిల్లాలలో అయిదారు మాసాల నుంచి పోస్టులు వేకెంట్‌గా ఉన్నవి. ఈ విషయం సీరియస్ లా మినిష్టర్

గారికి కూడా తెలుసు. ముఖ్యమంత్రి గారికి తెలుసు. సెవరల్ టైమ్స్ దీని విష యంలో నేను చెప్పడం జరిగింది. కలెక్టర్స్ ప్రపోజల్స్ పంపించిన తరువాత ఈ ప్రపోజల్స్ పెండింగులో పెట్టి ఆలస్యము చేయడానికి గల కారణాలు ఏమిటి? ప్రపోజల్స్ పంపించిన తరువాత కూడా నేను చీఫ్ మినిస్టరుగారికి చెప్పడం జరిగింది. మంచి ఆఫీసర్స్‌ను సెలక్టు చేస్తున్నామని అంటే— మంచివారు అంటే ఏమిటో ఆ మాటకు అర్థం ఏమిటో నాకు అర్థము కావడము లేదు.

ఈ రకంగా పెట్టడం కాస్త పక్షపాత దృక్పథాన్ని వ్యక్తం చేస్తుంది కాబట్టి దీనిని వెంటనే చేయడానికి ముఖ్యమంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకుంటారా.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా. దీని విషయం వెంటనే అమలుపరచడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు : ఈ ఖాళీలు క్రింది కోర్టులలో ఉన్నాయా. హైకో ర్టులో కూడా ఉన్నాయా? మంచి వారు అంటే ఏమిటి దానికి ఏమైనా గైడు లైన్సు ఉన్నాయా?

శ్రీ జి. రాజేశం గౌడు : సెషన్సు కోర్టులలో ఖాళీలు ఉన్నాయి. హైకోర్టులో ఒక్క గవర్నమెంటు ప్లీడరు పోస్టు మాత్రమే ఖాళీ ఉన్నది.

శ్రీ యస్. విశ్వనాధ్ (బుగ్గారం) : న్యాయమూర్తుల నియామకంలో రిజ ర్వేషనులు ఉన్నాయా? ఉంటే ఏ విధంగా నియమిస్తున్నారు? స్త్రీలకు ఏమైనా ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నారా?

శ్రీ జి. రాజేశం గౌడు : గత ప్రభుత్వం వారు ఈ రిజర్వేషనులు పాటించ లేదు. శ్రీ రామారావుగారి ప్రభుత్వం వచ్చిన తరువాతనే బి.సి.లకు 25పర్సెంటు ఎస్.సి.లకు 16 పర్సెంటు ఎస్.టి.లకు 4 పర్సెంటు అని పెట్టారు. అట్లాగే స్త్రీలకు కూడా సముచితస్థానం ఇవ్వబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ప్రభుత్వం యొక్క పోలసీ ప్రకారం 30 పర్సెంటు స్త్రీలకు కూడా కేటాయిస్తున్నాము అన్నారు. స్పెసిఫిక్‌గా ఈలా ఆఫీసర్సు పోస్టుల విషయంలో కూడా 30 పర్సెంటు రిజర్వేషను స్త్రీలకు ఇస్తారా?

శ్రీ జి. రాజేశంగౌడు : జిల్లా కలెక్టర్లు, జిల్లా జడ్జీలు సూచించిన అభ్యర్థు లలో మహిళలు ఉంటే వారికి తప్పకుండా ప్రిఫరెన్సు ఇవ్వడం జరుగుతుంది. అలాగే బి.సి.లకు, ఎస్.సి.లకు కూడా ప్రాధాన్యత కల్పిస్తాము.

Sri Kudipudi Prabhakar Rao : Mr. Speaker, the Minister has mentioned a per-centage for B.Cs, S.Cs and S.Ts. ప్రత్యేకంగా లేడీస్‌కి కూడా లా ఆఫీసర్స్‌లో పెర్సంటేజి ఇస్తారా? స్త్రీలకు పెర్సంటేజి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయమనండి.

You make a specific percentage.

Mr. Speaker : The method is that the District judge and the District Collector, prepare a panel and submit it to the Government The Government has to nominate one person out of the panel but the Government cannot do on its own accord.

Sri Kudipudi Prabhakar Rao : But the Minister has specifically said that certain percentage is reserved for B Cs. S.Cs. and S.Ts what about the policy of the State Government? You ought to have mentioned it. Let the Minister clarify it.

Mr. Speaker : He has already clarified it. Unless the District Collector and the District Judge recommend certain name, the Government cannot nominate anybody. In fact, these are the Government posts It is only retaining a lawyer. The panel has to be sent by the District Judge and the District Collector to the Government. From among the names in the panel, the Government nominates one. That means it is only retaining the lawyer.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : గవర్నమెంటులో ఒక పాలసీ తీసుకుంటే వారు చేస్తారు గదా అని వారు అడుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : అది అప్పాయింటుమెంటు కాదు. రెగ్యులర్ గవర్నమెంటు అప్పాయింటుమెంటు కాదు. జడ్జీలు, కలెక్టర్ల పేర్లు పంపితే దానిలో నుండి తీసుకుంటారు. ఫైనల్ నిర్ణయం గవర్నమెంటు చేస్తుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు : 30 పర్సంటు స్త్రీలకు కేటాయింపు చేస్తాం అని ముఖ్యమంత్రి గారు తమ పాలసీ మేటరుగా చెప్పారు. అది ఈ విషయంలో కూడా స్పెసిఫిక్‌గా చెప్పవచ్చు కదా?

శ్రీ ఎన్.టి. రామారావు : ఆయావారికి వారు చేయతగ్గ ఉద్యోగాలలో రిజర్వేషనులను అనుసరించి వాటిలో 30 శాతము స్త్రీలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కాని ఆ రిజర్వేషన్సు యిక్కడ ఈ లా ఆఫీసరుకి ఏ విధంగా అనువర్తించబడుతుందో అది పరిశీలన చేసి చెప్పాలి గాని ఇప్పటికిప్పుడు నిర్ణయం చెప్పడానికి వీలు లేదు.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

150-A

### RE- ENUMERATION FOR PROVIDING GREEN RATION CARDS

S N Q. No. 1350--S : Sarvasri N. Raghava Reddy, Jakka Vehkaiah (Allur), P. Venkatapathi and N. Indrasena Reddy : Will the Chief Minister be pleased to State :

(a) whether the Government is aware of the fact that many people who are eligible for green cards are deprived of, due to wrong enumeration and on the other hand many ineligible persons are having green cards inspite of higher income ; and

(b) if so, whether the Government will order for the re-enumeration through Mandal Revenue Officers instead of Village Officers to set right the defects ?

శ్రీ ఎన్.టి. రామారావు

ఆకుపచ్చ కార్డులకు అర్హులైన కుటుంబాల వారందరికి ఆకుపచ్చ కార్డులు జారీ చేయవలసిందని, ఆకుపచ్చ కార్డులకు అనర్హులైవుండి వాటిని కలిగిఉన్న వ్యక్తుల నుండి ఆ కార్డులు తీసివేయవలసిందని కూడా ప్రభుత్వం కలెక్టర్లకు అనేకసార్లు ఆదేశాలు యిచ్చింది.

లేదండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఇది మాకు ఒక పెద్ద సమస్యగా ఉంది. ఆ నాడు విలేజి ఆఫీర్సు ఉండగా వాళ్ళు వ్రాసినటువంటి ఆదాయం ఆధారంగా ఈ పచ్చ కార్డులు యివ్వబడినాయి. ఈనాడు మీరు వాటిని బియ్యానికి కాకుండా ఇంకా గుడ్డలు మొదలైనవాటికి కూడా పచ్చ కార్డు ఉన్నవారికి అని నిర్ణయిస్తున్నారు. ఈ కార్డులు ఇవ్వడం సరిగా జరగలేదని నల్లగొండలో అనేక వందల కేసులు చూపించాను. ఎప్పటికప్పుడు అప్లికేషను ఇస్తే పరిశీలిస్తాము అంటున్నారు. అట్లాకాకుండా దానిని మరల తిరిగి ఎన్యుమరేటు చేయించి వాస్తవమైన ఆదాయం ప్రకారం కార్డులు ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు : అధ్యక్షా, యింతవరకు యే విధమైనటువంటి చర్యలు ప్రభుత్వము తీసుకున్నదో మనవి చేయడం జరిగింది. ఎక్కడైనా పొరబాట్లు జరిగి ఉంటే శ్రద్ధ తీసుకుని కార్డులు సరిచేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

వృత్తి పని వారలకు కూడా రాయితీలు ఇవ్వాలని ఒక కుటుంబములో అంతా కలిసి ఉంటే వారికి కూడా వేరే వేరే కార్డులు అవసరమైతే ఇవ్వమని చెప్పడం జరిగింది. ఇంకా ఏమైనా అవకతవకలు జరిగితే వాటిని ఏ విధంగా చేసుకుంటే సరి అయిన విధానం అమలు జరపడానికి వీలుంటుందో అది ఆలోచించడం మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : కొంత మంది కూలి వారికి కార్డులు దొరకలేదు. అట్లాగే కొంతమంది రైసు మిల్లులు ఉన్న వారికి కూడా ఆకుపచ్చ కార్డులు ఇవ్వడం జరిగింది. నేను ఇదివరకే కమీషనరుగారికి వ్రాశాను. తిరిగి పరిశీలించలేము అని స్థానిక అధికారులు చెబుతున్నారు. యిప్పుడు మండలి ఆఫీసర్లు వారు ఉంటారు కాబట్టి దీనిని తిరిగి ఎన్యుమరేట్ చేయిస్తే ఉన్న బోగస్ కార్డులు పోతాయి. సరి అయిన కార్డులు వస్తాయి. ఆ రకంగా చేయడం వల్ల మనకు వచ్చే యిబ్బంది ఏమిటి ? అదనపు ఖర్చు కూడా ఉండదు కదా ? అందుకనే ప్రతి మండలానికి 10, 16 గ్రామాలు ఉంటాయి కాబట్టి యీ గ్రీన్ కార్డుల డిస్ట్రిబ్యూషన్ సరిగా జరిగిందా లేదా అనేది మండలాలలోనె పరిశీలించి క్రొత్తగా ఎన్యూమరేషన్ జలిపి కార్డులు పంచిపెడితే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు : ఒకసారి ఎన్యూమరేషన్ చేయడం జరిగింది కాబట్టి యిపుడు కొత్తగా మండలాలలో ఉన్న వారి కార్డులు పరిశీలన చేస్తే సరిపోతుంది. అక్రమంగా కార్డులు తీసుకున్న వారి పేర్లు పరిశీలన జరిపిన తరువాత తేలితే వారి మీద చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. యిప్పుడు మండలాల వ్యవస్థ వచ్చినపుడు ఆ విషయంలో ఆలోచన చేయవచ్చును. యిక నల్లగొండ జిల్లాకు సంబంధించి 1940 అప్లికేషన్స్ కార్డుల కొరకు వస్తే అందులో 279 మందికి కార్డులు యివ్వడం జరిగింది.

شری اسپیکر :- جو مزدوری کرتے ہیں ان لوگوں پر یہ لاگو نہیں ہوتا ہے۔
شری محمد امان اللہ خان :- میں چیلنج کے ساتھ کہتا ہوں ایسا ہی ہو رہا ہے۔
شری اسپیکر :- جو لوگ مہینہ 600 روپئے کماتے ہیں یہ ان لوگوں پر لاگو نہیں ہوتا ہے۔

శ్రీ పి. వెంకటపతి : రాష్ట్రంలో చాలా ప్రదేశాలలో అర్హమైన వారికి పచ్చకార్డులు లేవు. కాబట్టి రీ ఎన్యూమరేషన్ జరిపితే యిబ్బందులు వస్తాయి అనుకున్నప్పుడు 24 వేల కార్డులు ఉంటే అందులో 13 వేల పసుపు రంగు కార్డులు ఉన్నాయి. అందువల్ల దారిద్ర రేఖవద్ద అదిఆగినట్లు కనపడుతున్నది. చాలాచోట్ల అర్హత

కలిగిన వారికి పచ్చ కార్డులు లేవు. అటువంటివి ఉన్నప్పుడు స్పెసిఫిక్‌గా ఏమైనా రిప్రజెంటేషన్స్ వస్తే చూస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు : అప్లికేషన్స్ పెట్టిన వారం రోజులలో డిస్పోజ్ ఆఫ్ చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు చెప్పిన సూచనను తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ పి. వెంకటపతి : అనకాపల్లి నుంచి చాలా రిప్రెజెంటేషన్స్ యిచ్చారు. యింతవరకు ఏమీ వాని మీద చర్య జరిగినట్లు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఎన్యూమరేషన్ జరుగుతున్నపుడు రిక్షా లాగుకునేవారు, కూలిచేసుకునేవారు వారికి వచ్చే ఇన్‌కం ఎంత అని అడిగినపుడు వారు 20, 30 రూపాయలు రోజుకు ఉంటుందని చెప్పిన వారికి హయ్యర్ ఇన్‌కమ్ గ్రూప్ క్రింద తీసుకొని వారికి గ్రీన్‌కార్డు యివ్వలేదు ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో కూడా ఏమీ చేయని వారికి, ఎం.ఎల్.ఏ గారికి కూడా యివ్వడం జరిగింది. అది పేపరులో కూడా వచ్చింది. అప్లికేషన్స్ పెట్టుకొనినా కూడా పులకపేట్ పలక్‌నగర్‌లో పనిచేసే కూలీలకు ఏమీ సహాయం చేయబడలేదు.

మిస్టర్ స్పీకర్ : ఒక వారం రోజులలో యిస్తారని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే రిక్షా లాగుకునేవారు కూలి చేసుకునేవారు రిప్రజెంటేషన్స్, అప్లికేషన్స్ పెట్టుకోవాలని అడగకుండా మరల సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారే కొత్తగా ఎన్యూమరేషన్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాము.

శ్రీ ఎన్. టి. రామారావు : ఎవరు అయితే చేతిపనులు, కూలిపనులు చేస్తుంటూ ఉంటారో, రిక్షాలు లాగుకుంటూ బ్రతుకుతున్నారో స్వయకష్టముచేసి బ్రతికే వారికి యీ పచ్చకార్డులు యివ్వాలని ప్రభుత్వం యిదివరకే నిర్ణయం తీసుకున్నది.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి : (వాయల్పాడు) రీ ఎన్యూమరేషన్ జరిగితే యిటువంటి డిఫికల్టీస్ అన్నీ పోతాయి. ఇప్పుడు మండల్ వ్యవస్థ ఉంది ముఖ్యమంత్రి గారు రీ ఎన్యూమరేషన్ చేయించడానికి ఎందుకు వెనుకాడుతున్నారో తెలియదు. శాసనసభ్యులమైన మేము మా నియోజకవర్గాలకు వెళ్ళినపుడు ప్రజలుఅడిగే ప్రశ్నలకు సమాధానంచెప్పలేక చాలాఆవేదన పడుతున్నారు. ఎవరికి ఏకార్డురావలసిఉందో ఆకార్డు యిప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు: నేను చాలా విచారపడుతున్నాను. శాసనసభ్యులకు ఏమైనా యిబ్బందులు కలిగినాయంటే రీ ఎన్యూమరేషన్ చేయడానికి వెనుకాడేదిలేదు. ఏమైనా కార్డులు యివ్వడంలో అవకతవకలు జరిగి అధికార దుర్వినియోగం జరిగితే యీ మండల్ వ్యవస్థ ఇంప్లిమెంటేషన్‌లోకి వచ్చినపుడు ఏ విధంగా చేయాలో ఆలోచించ వచ్చును. తరువాత ఎం.ఎల్.ఏ ఎవరైనాసరే సర్వేచేయించి సరైన కార్డులు యిచ్చేందుకు గురు సర్టిఫై చేయడానికి ముందుకు వస్తే అటువంటి వారికి తప్పకుండా ప్రోత్సాహం యివ్వడం జరుగుతుంది. ఇపుడు మన నరసింహారెడ్డిగారు లాంటి శాసన సభ్యులు అటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని కూడా నేను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమనుల్లా ఖాన్ : (చంద్రాయన్‌గుట్ట) ఈ కార్డులు యిస్యూ చేస్తున్నపుడు అవకతవకలు సరిదిద్దడానికిగాను మౌళికంగా కొన్ని మార్పులు చట్టంలోనే తీసుకురావలసి ఉంది. రిక్షా పుల్లర్స్ కూలీలు శ్రమచేసుకునేవారు ఎక్కడైనా 800, 900 రూపాయలు నెలకు సంపాదించుకుంటే వారిని ఆ విధంగా నమోదుచేసి వారికి గ్రీన్ కార్డులు యివ్వడంలేదు. అందువల్లనే చట్టంలో మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. ఈ విధంగా మొత్తం ఈ ట్విన్ సిటీస్‌లోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద డిఫికల్టీలు వచ్చాయి కాబట్టి రీ ఎన్యూమరేషన్ చేస్తారా అని అడుగుతున్నాను.

(జవాబులేదు)

ముఖ్యమంత్రిగారు నా ప్రశ్నలకి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : కాయకష్టము చేసుకునే వారికి నెలసరి జీతాలు తెచ్చుకునే వారికి ఎక్కువ సంపాదన ఒకవేళ ఉన్నా వారిని ధనవంతులుగా పరిగణన లోనికి తీసుకోకుండా వారిని బీదవారి క్రిందనే ప్రకటించాలని ఆదేశాలు యివ్వవలసిందిగా ఆఫీసర్లకు యిదివరకే చెప్పడం జరిగింది.

శ్రీ జి. ఎర్రునాయుడు : (చోడవరము) ఎవరికి అయితే 6,000 రూపాయలు సంవత్సరానికి ఆదాయం ఉంటుందో వారికి ఈ గ్రీన్ కార్డులు యివ్వాలని నిర్ణయించడం జరిగింది. చోడవరం నియోజకవర్గంలో కరణం మునసబులు ఇన్‌ఫ్లుయన్స్‌తో కార్డులు యిస్యూ చేయడం జరిగింది. ఆ నియోజకవర్గంలో నేను పర్యటన చేసినపుడు నాకు ప్రజలు వారియిబ్బందులు తెలియజేసారు. అందువల్ల నేను ముఖ్యంగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే సంబంధిత ఎం.ఎల్.ఎ కనుక సర్టిఫైచేస్తే సరైన కార్డులు యిస్యూ చేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు : నేను మనవిచేసేది ఏమిటంటే శాసనసభ్యులు ఎవరైనా సర్టిఫై చేసినపుడు తప్పకుండా కార్డులు యివ్వడం జరుగుతుంది. ఎం.ఎల్.

ఏలు నర్టిఫైచేసిన దానికి కలక్టర్లు అధిక ప్రాధాన్యత చూపాలని ఆదేశాలు యిచ్చాము. ఇంకా ఏమైనా లోపాలు ఉంటే పరిశీలనచేసి మరల ఆదేశాలు యివ్వడం జరుగుతుం దని మనవిచేస్తున్నాను.

0.00 a.m. శ్రీ మసాల ఈరన్న : (ఆలూర్) అధ్యక్షా, ఈ విధంగా అవకతవకలు జరుగుతున్నాయని నేను ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాసాను ఒక నల్లగొండ జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తంలో 6 లక్షల 69 వేల పచ్చకార్డులను తీసివే సారు. ఈ విధంగా చేయడం అన్యాయమని నేను ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాస్తే దీని గురించి పరిశీలన చేస్తామని మాత్రం జవాబు ఇచ్చారు 2 ఎకరాల పొలం ఉన్న వారికి 12 ఎకరాలు ఉన్నట్టు 3 ఎకరాల పొలం ఉన్నవారికి 30 ఎకరాల పొలం ఉన్నట్టు దానిద్వారా ఎక్కువ ఆదాయం వస్తున్నట్టు వ్రాసుకొని కార్డులను కుదింపు చేసారు. ఈ విధంగా పచ్చకార్డులు తీసివేయడంవల్ల ప్రజలు వైద్య సౌకర్యంగాని బట్టలు పొందే సౌకర్యంగానీ వారి పిల్లలకు పుస్తకాలు పొందే సౌకర్యాన్ని కోల్పో యారు. వారికి ఆకుపచ్చ కార్డులు లేకపోతే లేకపోయే, కనీసం రికార్డుల్లో చూపించి నట్టుగా అంత మొత్తమైనా వారికి ఇవ్వండి. (నవ్వులు) కేవలం నల్లగొండ జిల్లాలోనే కాక రాష్ట్ర మొత్తంమీద ఈ విధంగా లక్షలాదీ మంది పచ్చ కార్డులను కోల్పోయారు అందువల్ల ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటే తప్ప వారికి న్యాయం జరగదని మనవి చేస్తున్నాను. అంతేకాక ఇంకో కోటి జనాభాకు కార్డులు లేవని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో ఇన్ని గొడవలు జరుగుతున్నాయంటే అది దురదృష్టకరం ఏమైనప్పటికి అవకతవ కలు దృష్టికి వచ్చినచోట చర్యలు తీసుకోవడం జరిగింది. పచ్చకార్డులు కోల్పోయిన 203 కేసులు ఈరన్నగారు ప్రభుత్వానికి అందిస్తే అందులో 50 కేసులలో వారికి ఆకు పచ్చ కార్డులు పొందడానికి అర్హత ఉందని నిర్ధారించి వారికి కార్డులు కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి వచ్చిన సంఘటనల విషయంలో తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : షార్టు నోటీస్ క్వశ్చన్ అనగానే దానికి మిగతావాటికన్నా ఎక్కువ ప్రాధాన్యత ఏమీరాదు. అందువల్ల రెగ్యులర్ క్వశ్చన్ మాదిరిగా 5 నిమి షాలలో పూర్తి చేయాలి ఎందుకంటే ఇంకో క్వశ్చన్ కూడా ఉంది. మిగతా బిజినెస్ ఉంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు : దొంగకార్డుల గురించి స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇస్తే విచారిస్తామన్నారు. అది అలా ఉంచి కొత్తగా కార్డు ఇస్తున్నారు కదా. అలా

కొత్తకార్డు ఇచ్చినచోట ఇదివరకు ఎంతవరకు సప్లయిచేసివారో ఇప్పుడూ అంతే సప్లయి చేస్తున్నారు. అందువల్ల కొత్తగా కార్డులు పెరిగినచోట సరకుల కోటా కూడా ఆ మేరకు పెంచాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు : ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈనాడు కావలసిన మేరకు బియ్యాన్ని సేకరించడం జరిగింది. పూర్తిగా సరిపోయేటంత బియ్యంనిలువలు ఉన్నాయి. ప్రతి జిల్లాలోనూ కార్డులు ఉన్నవారందరికీ యివ్వవలసిన మేరకు బియ్యం యివ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : హరిజనులలో నూటికి 90 మంది పేదవారు. అదే విధంగా చేనేత కార్మికులలోకూడా నూటికి 90 మంది పేదవారేఉన్నారు అలాంటప్పుడు హరిజనులు మరియు చేనేత కార్మికుల విషయంలో ఆదాయం గురించి ప్రత్యేకమైన వెరిఫికేషన్ లేకుండా కేవలం కులాన్ని ఆధారంగా చేసుకొని పచ్చకార్డులు యిచ్చే విషయం పరిశీలిస్తారా? యిక ముఖ్యమంత్రిగారు మరో సమస్యను దాటవేస్తున్నారు. అదేమిటంటే ఎం.ఎల్.ఏ. లు రికమండ్ చేసినవారి విషయంలో వెరిఫికేషను అనేది లేకుండా పచ్చ కార్డులు యివ్వవలసిందిగా ఆదేశాలు జారీచేస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు : ఏదైనా కూడా ప్రభుత్వ ఆచరణ విధానాలకు లోబడే పనులు జరుగుతాయని మనవిచేస్తున్నాను. అయితే గౌరవ సభ్యుల ద్వారా వచ్చినవాటి విషయంలో ప్రాధాన్యత యివ్వడం మాత్రం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఈ కార్డు పద్ధతి ప్రవేశపెట్టాక ఒక పద్ధతి ప్రకారం అర్హులైన పేదవారిలో చాలా మందికి బియ్యం మొదలైనవి యిచ్చేవారు. అయితే తరువాత ఈ భారాన్ని మోయలేక కార్డుల కుదింపు కోసం ప్రభుత్వం సీక్రెట్‌గా కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాక అధికారులు పచ్చకార్డు ఉన్నవారి ఇళ్ళకు వారు పనులకు వెళ్ళిన సమయంలో వెళ్ళి మెర్సిలెస్‌గా వారి కార్డులను కుదింపుచేసారు. ఫలితంగా అర్హులైన చాలా మంది కార్డులను కోల్పోయినారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, ప్రతి జిల్లాలోనూ ఈ విధంగా జరిగింది. అందువల్ల మళ్ళీ ఎన్యూమరేషన్ జరపాలి. అంతేకాక ఈనాడు గ్రామాలలో బలహీన వర్గాలవారి కార్డులు అన్నీ డీలర్స్ వశమవుతున్నాయి. మీరు నిజంగా బలహీన వర్గాలవారి సంక్షేమం కావాలనుకొంటే దీనిని అరికట్టి మళ్ళీ ఎన్యూమరేషను మొదలు పెడతారా ?

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి : రీ ఎన్యూమరేషన్ చేయిస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అయితే అందుకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందో, అధికారులు యిలాంటి సలహా ఎందుకు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. రీ ఎన్యూమరేషను చేయిస్తే దొంగ కార్డులు ఉన్నవారు పోతారు, అర్హులైనవారికి కార్డులు ఉంటాయి.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి : యిలా జరగడంవల్ల ఏ పేదవారి సంక్షేమం కోసం మీరు ఈ కార్యక్రమం చేపట్టారో ఆ పేదవారికి ఫలితాలు అందడంలేదు దీని వల్ల పేదవారు బాధపడుతున్నారు. ప్రభుత్వము పునరాలోచించి రీ ఎన్యూమరేషను చేయించడంలో తప్పులేదు. అందువల్ల రీ ఎన్యూమరేషన్ చేయిస్తే మీరు ఆశించినట్లు పేదవారికి ప్రయోజనం కలుగుతుంది. లేకపోతే దోపిడీ వర్గం పెరిగిపోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు : అర్హతలేని వారు కార్డులు తీసుకొనివుంటే వారి విషయంలో చర్యతీసుకోవడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఇక రీఎన్యూమరేషన్ విషయానికి వస్తే ప్రస్తుతం ఏర్పడిన మండల వ్యవస్థ పటిష్టమైన తరువాత ఆవిధంగా చేయడానికి వీలుంటే చేయవచ్చు. ఏదైనా ఒక సంవిధానాన్ని సృష్టించి మన కార్యక్రమాలు బాగా అమలు జరిగే విషయాన్ని పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

## ATTACK ON HARIJANS ON 15 8.1985 OVER A LAND DISPUTE AT KHANDYAM VILLAGE, SRIKAKULAM DISTRICT

150-B

SNQ. No. 1365-A-Sarvasri Masala Eranna, V. Rambhupal Choudary, P. Damodar Reddy, M.V. Mysura Reddy, K Rambhupal Reddy and M. Baga Reddy : Will the Minister for Home for be pleased to State :

(a) whether it is a fact that Harijans were attacked by upper class community on 15-8-85 at Khandyan village Srikakulam Dist. over a land disput and the police failed to arrest none so far ;

(b) whether it is also a fact these harijans were not allowed to cultivate the Banjara land which was assigned to them with D-pattas and who are paying land tax also ; and

(c) if so, the action proposed to be taken ?

హోంశాఖా మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు : శ్రీకాకుళం జిల్లా, ఖండ్యాం గ్రామంలో హరిజనేతరులైనవారు హరిజనులపైన దాడిచేసిన మాట వాస్తవమే. 21-8-1985న పోలీసులు 32 మందిని అరెస్టు చేయగా ఆయుగురు వ్యక్తులు కోర్టులో లొంగిపోయారు.

లేదండి.

ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మసాల ఈరన్న : అధ్యక్షా, ఈ రోజు గౌరవనీయులైన హోంమంత్రిగారు కొద్దిగా నిజం చెప్పారు. అయితే ఇందులో ఆర్.డి.ఓ. గారు వాస్తవంగా ఎక్కువ పాత్ర వహించారు. అది గమనించి జిల్లా కలెక్టరుగారు వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. అయితే దెబ్బలుతిన్న హరిజనులమీద కేసులు నమోదుచేయడం అన్యాయం అవుతుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇకపోతే ఆగస్టు 15వ తేదీన హరిజనులు వాళ్ళపొలాలలో పనిచేసుకొంటుంటే సర్పంచుగారు జనాన్నితీసుకుపోయి వాళ్ళను పొలాలలోంచి గెంటించారు. ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను. ఇక ఆర్.డి.ఓ. గారు చేసిన పనికి వాస్తవంగా ఆయనను డిస్మిస్ చేయాలి. కలెక్టరుగారు ఆయనను సస్పెండ్ చేసారు సూపరింటెండెంట్ గారు కొద్దిగా పనిచేసారు. కాని సరైన పని చేయలేదు. హరిజనులపై కేసులు పెట్టడం అన్యాయం. నేరం చేసిన వారిపై కేసుపెట్టారు కాని సరైన సెక్షను క్రింద కేసు పెట్టలేదు. 21 మంది వారిపై అటాక్ చేశారు. అంత మందిపై కేసు లేకుండా చేస్తారు. ధనికుల మాటవిని ఆర్.డి ఓ తప్పటడుగు వేసారు మొత్తం 62 మంది హరిజనులు అందులో 5, 6 మంది వెలమలు కూడా బాధపడుతున్నారు గంట్ర గొడ్డళ్ళు తీసుకువెళ్ళి వారి చెలక పొలాలను పూర్తిగా నాశనం చేశారు. బాధితులకు కలెక్టరుగారు కొంత డబ్బు ఇచ్చారు కాని అది సరిపోవడంలేదు. అందువల్ల వారికి ఎక్కువ డబ్బు ఇవ్వాలి. ఇక ముద్దాయిలను అరెస్టుచేసి 307 వ సెక్షన్ క్రింద కేసులు పెట్టడమే న్యాయం. ఇదిచేసి హరిజనులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, 15వ తారీకున ఖండ్యం గ్రామంలో ఆదినారాయణగారని ఒక అగ్రవర్ణానికి చెందిన ఆయన చేలో యీ హరిజనులను కొంత మందిని పనికి పెట్టుకుని ఆ గ్రామం సామూహిక కార్యక్రమాలకు బరియల్ గ్రౌండుకు ఉపయోగించేటటువంటి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి వీరిని ఉపయోగిస్తే ఆ గ్రామస్థులు కొంత మంది దీనికి అభ్యంతరం చెపుతూ అక్కడ తగాదా ఉత్పన్నం అయింది. యిది బరియల్ గ్రౌండు గ్రామానికి చెందినది అని స్మశాన వాటిక కలుపుకోవడానికి ప్రయత్నం చేయడంతో తగదా ఉత్పన్నం అయింది. మాటా

మాటా పెరిగిన తరువాత ఘర్షణ జరిగిన తరువాత అక్కడ అగ్రవర్ణాల వారు లేరు. బలహీన వర్గాలకు సంబంధించిన వారువున్నారు అక్కడ. వారికి యిద్దరికి ఘర్షణ జరిగి నప్పుడుఒక యిద్దరు, ముగ్గురు హరిజనులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. గాయాలు తగిలితే హాస్పిటల్‌లో చేర్పడం జరిగింది. ఎవరు అయితే వున్నారో (38 మంది) అప్పటికప్పుడు అరెస్టు చేయడం, వెంటనే తతిమా వారిని కోర్టులో హాజరుపరచడం జరిగింది. యిరు వర్గాల కేసులు రిజిస్టరు చేయడం జరిగింది. హరిజనులకు 43 ఎకరాలలో వారికి 20 ఎకరాలు 15 సెంట్లు చొప్పున యివ్వడం జరిగింది. హరిజనుల భూములకు సంబంధించిన తగదా కాదు. ఆది నారాయణగారు బరియల్ గ్రవుందును ఆక్రమించడానికి ప్రయత్నం చేసేటటువంటి సందర్భంలో జరిగింది. హరిజనులకు చెందిన 7 ఎకరాలకు సంబంధించి భూమికో పంటను ధ్వంసం చేస్తే, జిల్లా కలెక్టరు అక్కడికి వెళ్ళి వెంటనే నష్టపరిహారంగా రూ. 1470 యివ్వడం జరిగింది. అలాగే, హరిజనులకు దెబ్బలు తగిలిన వారికి యీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు రూ. 5,250 హరిజనులకు దెబ్బలు తగిలిన వారికి యివ్వడం జరిగింది. వెంటనే పోలీసు అధికారులు, కలెక్టరుగారు సత్వర చర్య తీసుకుని శాంతి భద్రతలు కాపాడ టంలో పరిస్థితులు విషమించకుండా చేయడం-ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. యిందులో ఎవరికీ ఎక్కడ జాప్యం జరగలేదు.

శ్రీ మసాలా ఈరన్న : అధ్యక్షా, 12 సంవత్సరాలనుండి సాగుచేస్తున్నారు. అలాంటి పొలాన్ని-వీరు దాంట్లో సగభాగం యిచ్చేసి హరిజనుల నుంచి తీసుకున్నారు. అక్కడ సర్పంచ్ గారు దవుర్జన్యంగా యిప్పించడం, అలాంటి బరియల్ కొరకు వేరే యివ్వాలి గాని హరిజనులకు డి-పట్టాలు యిచ్చారు. డి-పట్టాలు బరియల్ గ్రవుండుకు పోతే న్యాయమా ? అది కాదు ప్రభుత్వ విధానం. వేరే స్థలాన్ని కేటాయించాలి. వేరే కొనివ్వండి, అది మీ ధర్మం. డి-పట్టాలు యిచ్చిన దాంట్లో బరియల్ గ్రవుండు చేయడం భావ్యం కాదు. దయచేసి ప్రభుత్వం యీ విషయంలో ఎక్కువ చొరవ తీసుకుని సహాయం చేయాలి. మాకు యిచ్చేది ఏమి లేదు. హరిజనులకు యివ్వాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆ గ్రామంలో 43 ఎకరాలు వున్న మాట వాస్తవం. అందులో 23 ఎకరాలు పట్టాలు యివ్వడం జరిగింది. యిది ఆపట్టాలు యిచ్చిన భూమికి సంబంధించినది కాదు. జిల్లా కలక్టరుగారు ఆ ఊరిలో బరియల్ గ్రౌండు వారికి లేదని వేరేభూమి ఎలాట్ చేశారు. హరిజనులది కాదు. ఆదినారాయణ గారు కలుపుకోవడానికి ప్రయత్నంచేస్తే గ్రామస్తులు అడ్డగిస్తే వచ్చిన తగాదా యిది. ఇది హరిజనులకు గ్రామస్తులకు తగాదా కాదు. ఒక భూస్వామి బరియల్ గ్రౌండు ఆక్రమించడానికి కూలీలచేత ఆక్రమించడానికి చేయబడిన ప్రయత్నం అని ఈరన్న గారు అనవసరంగా యిది హరిజన తగాదాగా చిత్రించడం శోచనీయం.

శ్రీ రామ్‌భూపాల్ చౌదరి : అధ్యక్షా, గత సమావేశంలో ముఖ్యమంత్రిగారు అన్నట్లు యిది మామూలు ఘటనే. ఎందుకంటే కారంచేడు తరువాత యిక్కడ అదే కాదు పలుకూరు, నంద్యాల మండలంలో కర్నూలు జిల్లా సేమ్ ఇన్‌సిడెంటు జరిగింది. ముఖ్యంగా నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసేది ఏమిటంటే యిలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో హరిజనులపై ఎక్కడ అత్యాచారాలు జరిగినా యీ ప్రభుత్వం అజాగ్రత్తగా వుండదు. జిల్లా కలక్టరు ఎస్‌పికి ఆదేశాలు యివ్వడం జరిగింది. హరిజనులపై ఎక్కడైనా అత్యాచారాలు జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వెంటనే అరెస్టు చేయమని విచారించమని ఆదేశాలు యివ్వడం జరిగింది. యిక్కడ కూడా హరిజనులకు సంబంధించినటువంటి 7ఎకరాలు భూమిలో వరినారు వేసినది ధ్వంసం చేస్తే వెంటనే 1470 రూపాయలు నష్టపరిహారంగా యివ్వడం జరిగింది. అదే రకంగా దెబ్బలు తగిలిన వారికి 5,250 రూపాయలు యివ్వడం జరిగింది. హరిజనులపై ఎక్కడ అత్యాచారాలు జరిగినా యీ ప్రభుత్వం చూస్తూ వూరుకోదు. వారి రక్షణకోసం చర్యలు తీసుకుంది.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి : మంత్రివర్యులు చెప్పారు హరిజనుల మీద ఎక్కడ అత్యాచారాలు జరిగినా ప్రభుత్వం చర్య తీసుకుంటుందని కాని ఈ సమస్యను పీసు ఆదినారాయణగారికి ముడిపెట్టారు. సంవత్సరం క్రిందట కూడా పంటనష్టం జరిగింది. మూడు రోజుల నుంచి ఆ గ్రామంలో ఘర్షణ జరిగినట్లు తెలుస్తున్నది. అటువంటప్పుడు ముందు శ్రద్ధ తీసుకుని ఎందుకు చర్యలు తీసుకోలేదు. హరిజనుల మీద దాడి జరక్కుండా ప్రభుత్వం ప్రివెంటు చేయలేక పోయింది. పంట నష్టానికి జరిహారం కట్టారు కాని నిరుడు సంవత్సరం జరిగింది కదా ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు : నిరుడు సంవత్సరానికి సంబంధించిన వివరాలు నాదగ్గర లేవు. ఈ సంవత్సరం ఆరోజు జరిగింది తెలుసు. ఆదినారాయణ చేల్లో బరియల్ గ్రౌండును కలుపుకోవడంలో ఏర్పడిన తగాదా యిది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : ఆర్‌డివోను కలక్టరుగారు సస్పెండు చేయవలసిన అవసరం ఏమి ఉంది. సమాధానం చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, నేను చెప్పాను దెబ్బలు తగిలినవి హరిజనులకు. కాని యిస్యూ వచ్చింది ఆదినారాయణగారి చేను దగ్గర దెబ్బ తగిలింది కనుక హరిజనులకు న్యాయం చేకూర్చాలని ఉద్దేశంతో 5,250 రూపాయలు యివ్వడం జరిగింది.

శ్రీ మసాల ఈరన్న : ఇద్దరి మధ్య గలాటా అన్నారు. ఇద్దరికి దెబ్బలు తగలకుండా హరిజనులకు ఒక్కరికే ఎట్లా తగులుతాయని అడగుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : యిద్దరు వెలమలకు కూడా తీవ్రంగా దెబ్బలు తగిలాయి. వారు ఇన్‌పేషంట్స్‌గా హాస్పిటల్‌లో ఉన్నారు.

శ్రీ ఎస్. విజయ రామరాజు : అధ్యక్షా, యిది చాలా దురదృష్టం. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హరిజనులకు బలహీన వర్గాలకు ప్రాణాలకు భద్రత లేకుండా పోతోంది.

This is the second incident within a few days You are not taking the gravity of the issue Sir

Mr Speaker : We understand the gravity of the issue and all the 294 Members understand the gravity of the issue Please put your supplementary.

శ్రీ ఎస్. విజయరామరాజు : మేన్ కల్ప్రిట్ సర్పంచ్ మీద మీరు తీసుకున్నటువంటి ఏక్షన్ ఏమిటి ? ఆ 40 ఎకరాల లాండు డిస్ప్యూట్ వుంది. ఆ డిస్ప్యూట్ లాండు తిరిగి హరిజనులకు యిచ్చే ఏర్పాటు చేయాలి. మీరు ఈ హరిజనుల మీద ఎటువంటి ఎట్రాసిటీస్ లేకుండా వారికి గన్స్ యిచ్చే ప్రతిపాదన ఉందా ? వారి ఆత్మరక్షణ కోసం.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, యిక్కడ సర్పంచ్ గారు అయిన శ్రీ సింహాద్రి నాయుడు పైన చర్య తీసుకోలేదు. వారికి ఎక్స్ పార్టీ పైన, అదే విధంగా ఆదినారాయణపై చర్య తీసుకోలేదు. కేవలం 38 మందిపై అవతల కొంత మందిపైన పేర్లు చెప్పారు. హరిజనులను కూడా అరెస్టు చేశారు. హరిజనేతరులు యింకా ఇన్‌పేషంటుగా వున్నారు. కనుక యీ పరిస్థితిలో నిష్పాక్షిక వైఖరి అవలంభించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ అత్యాచారాలు జరిగినా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు, కఠిన చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ఖాండ్యం గ్రామములో ఆదినారాయణ తప్ప యితర అగ్రవర్ణాలవారు లేరు. శ్రీకాకుళం జిల్లాలోని ఆ గ్రామానికి నేను స్వయంగా వెళ్ళాను.

Mr Speaker :—Mr. Raju, please sit down I am not allowing you It is a very bad precedent. He has given answer and I am allowing that gentleman to speak You please sit down.

Sri S. Vijayarama Raju :— it is not comprehensive Sir.

Mr. Speaker :— It will be comprehensive from somebody's point of view. You please sit down.

శ్రీ కె. ఎర్రంనాయుడు : అధ్యక్షా, ఆదినారాయణ అనే ఆసామి తప్ప మిగతా వారు హరిజనులు, ఇతర వెనుకబడిన కులాలవారు. ఈ ఆదినారాయణ అనే వ్యక్తి కొంతమంది హరిజనులను ప్రోత్సహించి, స్మశానాన్ని ఆక్రమించడానికి కోసం వారిని కూలికి పెట్టారు. ఎప్పుడయితే స్మశానాన్ని ఆక్రమించడానికి ఆదినారాయణ పూనుకున్నాడో, వెంటనే గ్రామస్థులు తమకు యిబ్బంది కలుగుతుందనే వుద్దేశ్యంతో ప్రొటెస్టు చేయడానికి వెళ్ళారు. యిరు వర్గాలకు ఘర్షణ జరిగింది. ఇది హరిజనుల మీద బలాత్కారంగా తిరుగుబాటు చేయడంకాదు. ఆ ఉద్దేశ్యం లేదు. ఆ గొడవ ఒకేరోజు జరిగింది. వెంటనే కలెక్టర్ గారు, యస్.పి. గారు వెళ్ళి చర్యలు తీసుకొనడం, నష్టపరిహారం యివ్వడం జరిగింది. వేరే హరిజనుల మీద అట్రాసిటీస్ జరపడం అనేది వాస్తవంకాదు. నేను గౌరవసభ్యులకు సరియగు సమాచారం రాలేదని భావిస్తున్నాను. అక్కడ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు సంతృప్తికరంగా వున్నాయని గ్రామస్థులు, హరిజనులు భావించారని తెలియ జేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ళ) : అధ్యక్షా, మంత్రిగారు తమ నివేదికలో ఆదినారాయణగారి వలన, ఆయన భూమి కబ్జాచేస్తున్నాడనే దురుద్దేశమే పోట్లాటకు దారి తీసిందని సవివరంగా ఒప్పుకున్నారు. ఆదినారాయణ వలననే ప్రభుత్వం వారు హరిజనులకు నష్టపరిహారం కట్టియివ్వడం జరిగింది. మన దగ్గర గూండా చట్టం, భూ ఆక్రమణల చట్టం అమలులో వున్నాయి. ఆదినారాయణ గారిని భూఆక్రమణల చట్టం క్రింద అరెస్టు చేశారా ? ఏమి చర్య తీసుకోబోతున్నారో మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆరోజున ఆదినారాయణగారు స్మశానానికి కేటాయించిన భూమిని ఆక్రమించడానికి హరిజన కూలీలను ఉపయోగించుకున్నారు. గ్రామస్తులు అడ్డగించడం వలన గొడవ జరిగింది. ఆదినారాయణగారిమీద చర్య తీసుకొనలేదు. కాని దెబ్బలు తగిలి బాధపడుతున్న హరిజనులకు మటుకు ప్రభుత్వం వెంటనే సహాయం చేసింది. ఆర్.డి.వో గారిని కలెక్టర్‌గారు ఎందుకు సస్పెండ్ చేశారని శ్రీ ఈరన్నగారు ఒక ప్రశ్న వేశారు. ఆ జిల్లాకు చెందిన శాసన సభ్యులను అడిగితే ఆర్.డి.వోను ఎందుకు సస్పెండ్ చేసిందీ తెలుస్తుందని మనవి చేస్తున్నాను. నేను చెబుతున్న రోజున ఆర్.డి.వోను ఖాండ్యంలో ఉండడంటే అక్కడకు వెళ్ళకుండా బొబ్బిలిలో ఏ పరిస్థితిలో వున్నాడో గమనించాలి. దురదృష్ట

వశాత్తు అయన ఆల్కాహాల్ డ్రింక్ తీసుకున్న సందర్భంలో కలెక్టర్‌గారు నిజాయితీతో వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. పనిని చూడడం కంటే బాధ్యతా రహితంగా యింకొకచోట వుండడం, డ్రింక్ సేవించడం జరిగింది. గవురవ సభ్యులు ఈరన్నగారు ఈ విషయం తెలుసుకుంటే సంతోషిస్తారని మనవి చేస్తున్నాను.

Sri Kudipudi Prabhakar Rao: Sir, there is one allegation here against the officer.

Mr. Speaker: That is altogether a different matter. You do not mix up things here please

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, వన్ ఎరిగేషన్ ఎగినిర్స్ ది ఆఫీసర్. హోంమినిస్టర్‌గారు, ఆర్.డి.వో గారు ఇన్‌టాక్సికేట్ అయివున్నారని చెప్పారు మెడికల్ చెకప్.... ..............

మిస్టర్ స్పీకర్ డోంటు మిక్సప్ థింగ్స్.

శ్రీ యు. సాంబయ్య : నేను స్పెసిఫిక్‌గా అడిగాను "భూ అక్రమణ చట్టం క్రింద ఆదినారాయణగారి మీద ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా" అని. ఆదినారాయణగారి వలననే......

శ్రీ వసంత నాగేశ్వరరావు : భూ ఆక్రమణ ప్రయత్నం జరిగిందిగానీ భూ ఆక్రమణ జరగలేదు. భూ ఆక్రమణ ప్రయత్నం వలన తగాదా జరిగింది.

శ్రీ వి. జయపాల్ : (పర్గా) గూండాలను శిక్షించడానికి, కేస్‌లలో త్వరగా జడ్జిమెంట్ ఇవ్వడానికి ప్రత్యేకంగా కోర్టులు వున్నాయి. భూ ఆక్రమణకు సంబంధించిన కేస్‌లలో త్వరగా జడ్జిమెంట్ యివ్వడానికి వీటికి కూడా ప్రత్యేకంగా కోర్టులు పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. హోంమినిస్టర్‌గారు సమాధానం చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఆ యోచన ప్రభుత్వం దగ్గరలేదు.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : నిన్నటి ప్రొసీడింగ్స్‌లో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు డిమాండ్స్ పర్ గ్రాంట్స్ మూవ్ చేయడం జరిగింది. అని అన్నారు. మీరు ఈ హౌస్‌ను వాయిదా వేసేటప్పుడు "డీమ్డు టు హావ్ బీన్ కన్సిడర్డ్" అని మీరు అన్నట్లు పేపర్‌లలో వార్తలు వచ్చాయి. నేను మనవి చేసేది ఏమంటే దీనిమీద

ఒక స్పష్టమైన రూలింగ్ కావలసిన అవసరం వుంది. వారు సభలో వీటిని మూవ్ చేయలేదు. అందువల్ల రీఓపెన్ చేయాలి. వారు మూవ్ చేయలేదు. ఓటింగ్ చేయడం జరగలేదు. కాబట్టి రీఓపెన్‌చేసి నిన్నటి ప్రొసీడింగ్స్ అన్నీ రిపోర్టు చేయాలని మనవి చేస్తున్నాను. వారు మూవ్ చేసిందిలేదు, మేము ఒప్పుకున్నది లేదు, కనుక రీఓపెన్ చేయాలి.

శ్రీ యస్. అమరనాథరెడ్డి : అధ్యక్షా, తమరు ఈ సందర్భంగా సభను వాయిదా వేయకముందు అన్ని బిల్స్ పాస్‌చేస్తామని చెబుతూ, అంతకు ముందు ముఖ్యమంత్రిగారు బెడ్ రిడెన్‌అని, 103 డిగ్రీల జ్వరం వుందని చెప్పారు. మీకు ఎవరో మిస్ ఇన్‌ఫార్మ్ చేశారు, ఆరోగ్యవంతుడుగా వున్న ముఖ్యమంత్రిగారు అనారోగ్య వంతుడిగా వున్నారని, మీరు చెప్పిన సమయంలో ముఖ్యమంత్రిగారు ఒక వివాహంలో వున్నారు. వారు ఎక్కడకు వెళ్ళినా మాకు అభ్యంతరం లేదు? ఆయనకు ఎక్కడకు వెళ్ళడానికి అయినా స్వాతంత్ర్యం వుంది. కానీ ఆరోగ్యవంతుడుగా వున్న ముఖ్యమంత్రిగారు అనారోగ్యంగా వున్నారని 103 డిగ్రీల టెంపరేచర్‌తో వున్నారని మీకు సమాచారం తెలియడం మీరు మాకు సభలో చెప్పడం జరిగింది. మీరు సత్యదూరమైన వార్త చెప్పారు.

( ఇంటరప్షన్ )

ముఖ్యమంత్రిగారి ఆరోగ్యం గురించి సభలోని సభ్యులమంతా ఆందోళన పడ్డాము మీకు ఎవరు మిస్‌ఇన్‌ఫార్మ్ చేశారో, వారు సభకు క్షమాపణ చెప్పుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి : ఇటువంటి యిస్యూ చేయకూడదని మీకు మనవి.

Sri P. Ramachandra Reddy (Sangareddy) : Sir. yesterday there was business regarding Financial Statement. passing of Budget i.e., passing of Demands and I draw your kind attention on Chapter 18 and rules 150 to 155. We were at the stage of transacting the business according to Rule 153 i e., the demands were under consideration, and especially, according to the Business Advisory Committee, it was prescribed by rules that on that day i.e., on 29-8-1985 Demands No: 41, 42, 53 Industries etc., and Demand No : 25 pertaining to Labour was fixed. The discussion was going on and it was continued for the next day also On 30th Demands No : 27, 28 and 29 pertaining to Social Welfare etc., were fixed and it was continued till 2 9-1985. We moved some Cut Motions in time. Copies of the Cut Motions admitted were

not communicated to us and as prescribed under the Rules, each Cut Motion ought to have been put to vote before putting Demand to vote. Yesterday you were pleased to announce that all the Demands standing for the day were passed. So, there was procedural irregularity and I request you to let us go statusquo ante and let us consider the demands of Industries Department along with Cut Motions. Let us go back to take the Demands of Social Welfare etc., for discussion, as there was deviation of Rules. Sir, in excitement this might have been happened for which I draw your kind attention. Let it be rectified at this stage before going to move other Demands, which may create more complications.

Mr. Speaker : Now on the representation of the Hon'ble Members that discussion and voting on Demands for Grants for Industries. Village and Small Scale Industries, Mines, Minerals Labour, Employment, Social Welfare Tribal Welfare, Women & Child Welfare etc., should be allowed I will convene the Business Advisory Committee meeting and we will allot five hours for this purpose and discuss the Demands, as desired.

Sri P. Ramachandra Reddy : Thank you, Sir.

శ్రీ ఎ. నరేంద్ర : ఆంధ్రప్రదేశ్‌లోని చీరాలలో వై. ఫణిభూషణాచారి అనే 70 సంవత్సరాల వృద్ధుడు మన యు.ఎస్.ఐ కరస్పాండెంట్ అయిన మురళీకృష్ణగారి తండ్రిని గత నెల 30 వ తేదీన మఫ్టీలో పోలీసులువచ్చి లాక్కుపోయారు. ఇంత వరకు వారి పత్తా దొరకడం లేదు. దీనిని అడ్మిట్ చేయమని చెప్పి రూల్ 329 క్రింద నేను ఇచ్చాను. 329 లో వేరే ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయడం గురించి ఉంది. ఈ విషయం హోమ్ మినిష్టరుగారి దృష్టికి కూడా తేవడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి : రూల్ 329 క్రింద మీరు అనుమతి ఇచ్చింది మన శాసనసభలోకి వచ్చిన తరువాత పోస్టుపోన్ అయింది. ఇంతవరకు అది రావడం లేదు. అది 10 లక్షల రూపాయలు అపహరణవి జయవాడలో జరిగిన దాని గురించి. రెండవది షార్ట్ నోటీస్ క్వశ్చన్. మన ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా మార్కెటింగ్ సొసైటీలలో జరిగిన పదికోట్ల రూపాయల కుంభకోణం గురించి దీనిని కూడా అడ్మిట్ చేశారు. అది కూడా పోస్టుపోన్ చేశారు. ఈ పోస్టుపోన్ చేసినవి అన్నీ కూడా అవినీతి కార్యకలాపాలకు సంబంధించినవి. అటువంటి వాటిని ప్రక్కను పెట్టడం పోస్టుపోన్ చేయడం, వాటికి కాలయాపన చేయడం ఎందుకో నాకు అర్థం కావడం లేదు. అవి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎక్స్‌ట్రా టైమ్ కూర్చోడానికి అంగీకరించలేదు. మీకు డేట్ కూడా ఇవ్వడం జరిగింది. అది 6వ తేదీకి వస్తుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) : రాష్ట్రములో తీవ్రమైన కాటక పరిస్థితులు ఏర్పడిన కారణంచేత మీకు ప్రతి జిల్లానుంచి కాలింగ్ అటెన్షన్స్ వచ్చి వున్నాయి. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సమస్య అయినందుకు ప్రభుత్వం నుంచి ఏదైనా స్టేట్‌మెంట్ ముఖ్యమంత్రిగారు ఇవ్వబోతున్నారా? రెండు గంటల సమయం కేటాయిస్తే దీని విషయంలో రాష్ట్రములో ఉన్న పరిస్థితిని మేము ప్రభుత్వ దృష్టికి తెస్తాము.

Mr. Speaker : Yesterday I have told you that one hour discussion is going to be permitted on this.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ఈవేళ అసెంబ్లీలో పరిస్థితి ఎలాగ ఉంది అంటే అభిమన్యుడు పద్మవ్యూహములో ప్రవేశించినట్లుగా ఉంది. కేంపస్‌లోనే కాకుండా అసెంబ్లీ వరండాలలో కూడా ఎస్‌బి పోలీసులు ఉన్నారు. ఎస్‌బి పోలీసులను ఉంచవలసిన నెసెసిటి ఏమి వచ్చింది?

Mr. Speaker : As far as the House is concerned, you leave it to me. Don't bother about it.

Sri Kudipudi Prabhakar Rao : It never happened hitherto. Why this suspicion? Where is the necessity of so many S. B. People n the varandah? You are not allowing anybody.

Mr. Speaker : To see that all the Member are given proper security.

Sri Kudipudi Prabhakar Rao : Hundreds of police people are around.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రూల్ 329 క్రింద కాజీపేటలో ఎస్‌ఐ హత్య గురించి ఇచ్చాము. మేము ముందు ఇచ్చాము. ఒకాయన చచ్చిపోయాడని ఇస్తే రావడం లేదు తెల్లారి ఇంకొక ఆయన చచ్చిపోతున్నాడు.

మిస్టర్ స్పీకర్ : మీరు కూడా బి.ఏ.సీలో ఉన్నారు. రూల్ 329 క్రింద 3 ఇస్తే రెండు సమాధానానికి ఎలా చేయాలి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : 29-8-85న ముఖ్యమంత్రిగారు పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్స్, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల ద్వారా రిక్రూట్‌మెంట్ చేసుకోవచ్చు. కోర్టులో వెకేట్ చేయించాము అన్నారు. ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కాబట్టి దీనిని తీసుకోవాలని కోరుతున్నాను.

## MATTER UNDER RULE 329

re : Arrest of a Watchman of Municipal High School, Santhapet, Chittor and Kidnapping of Sri Lokanadham Naidu at Chittoor during the month of August, 1985

శ్రీ ఆర్. గోపీనాధ్ (చిత్తూరు) : అధ్యక్షా, 2-8-1985న మున్సిపల్ హైస్కూలు సంతపేట గ్రవుండ్‌లో అనాధరైజ్డు ఆక్యుపేషన్స్ జరుగుటూ ఉంటే వాచ్‌మెన్‌వద్దని చెబితే అతనిని ఎస్.ఐ. అరెస్టు చేశారు. స్టేషన్‌కు ఎత్తుకుపోయారు. అతనిని అక్కడ కొడితే హెడ్‌మాస్టరుగారు, మున్సిపల్ ఛైర్మన్‌గారు, విద్యార్థులు అక్కడికి వెళ్ళి ఆయనను రిలీజ్ చేయమని కోరినా ఎస్.ఏ. రిలీజ్ చేయలేదు. దాని తరువాత విద్యార్థులు కలక్టరు గారికి మెసేజ్‌ఇచ్చే దానికి వెడితే త్రోవలో ఎస్‌పి కనపడి మేము శాంతిభద్రతలను కాపాడాలి మీరు వెళ్ళండి మేము దీనికి న్యాయం చేస్తామని చెప్పారు. వారు రిటరన్ అయి వచ్చేటప్పుడు తెలుగుదేశంవారు కొంతమంది హెడ్‌మాస్టర్‌ని కొట్టారు.

హెడ్‌మాష్టరును కొట్టినతరువాత హెడ్‌మాష్టర్ పోలీసుస్టేషనులో కంప్లైయింట్ యిచ్చారు. దానిపైన ఏమీ చర్య తీసుకొనలేదు. మరల సాయంకాలం కొంత మంది వెళ్ళి నాకు తెలిసినవారి దుకాణాల్ని పగులకొట్టారు. దానివల్ల ఆయనకు లక్షల రూపాయల నష్టం జరిగింది. ఆ రోజున నా కొడుకు మద్రాసు నుంచి మా కారులో వస్తూవుంటే మా కారును డామేజి చేశారు. నా కొడుకును కిడ్‌నేప్ చేయడానికి ప్రయత్నం చేశారు. దానిపైన కంప్లెయింట్ యిస్తే ఏమీ చర్య తీసుకొనలేదు. నేను హైదరాబాదు నుంచి అక్కడకుచేరి పోలీసు స్టేషనుకుపోయి చెప్పితే అప్పుడు యాక్షన్ తీసుకొన్నారు. హెడ్‌మాష్టరును కొట్టారు. వారు పోయి కంప్లెయింట్ యిస్తే ఎందుకు చర్య తీసుకొనలేదు. నా కారును డామేజి చేశారు. నా కొడుకుని కిడ్‌నెప్ చేయడానికి ప్రయత్నం చేశారు. దానిపైన కంప్లెయింట్ యిస్తే ఎందుకు చర్య తీసుకొనలేదు? ఆ కంప్లెయింట్స్‌మీద చర్యతీసుకొని వుంటే ఇదంతా జరిగి వుండేది కాదు కదా.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, 2-8-1985నాడు ఆ స్కూల్ వాచ్‌మెన్ అక్కడ అన్‌ఆథరైజ్డుగా గుడిసెలు వేయవద్దు అన్నాడని పోలీసు స్టేషనుకు తీసుకు

పోయి అతనిని కొట్టారు. మునిసిపల్ చైర్మన్, హెడ్‌మాష్టరు ఇది అన్యాయం, అతనిని ఎందుకు కొడతారు అంటే వారి మాటను వినకుండా బాదారు. స్కూల్ ప్రెమిసెస్‌లో అన్‌ఆథరైజ్డుగా గుడిసెలు ఎందుకు వేస్తున్నారని పిల్లలు, టీచర్స్ ప్రొసేషన్ పెడితే హెడ్‌మాష్టరును కొట్టారు. ఆ హెడ్‌మాష్టరు దెబ్బలు తగిలాయి. దానిపైన పోలీసులకు కంప్లెయింట్ యిస్తే చర్య తీసుకోకుండా ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో చూడాలని మనవి చేస్తున్నాను. కలెక్టరుకు చెప్పడం జరిగింది. శాసన సభ్యుని కారు, డామేజ్ చేయడం దానిలో వారి కుమారుడిని, డ్రైవర్‌ని కొట్టారని కంప్లెయింట్ యిస్తే చర్య తీసుకొనలేదు. వారి స్నేహితుని షాపును ధ్వంసం చేశారు. వీటిపైన చర్య తీసుకోకపోతే మేము ఇక ఎవ్వరికి చెప్పుకోవాలి? ఈ విధంగా పోలీసులు అక్రమంగా గూండాలతో చేతులుకలిపి చేస్తూంటే ఇక ఎవరికి చెప్పుకోవాలి

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, సంతపేట మునిసిపల్ హైస్కూల్‌లో గత 20 సంవత్సరాలుగా పాకలు వేసుకొని వున్నారు. వాటిని గోపీనాథ్‌గారు తన వివాహ సందర్భంలో వేదిక ఏర్పాటు చేసుకునాలని కొంతమందిని తీసుకువెళ్ళి వాటిని పీకించారు. ఆ పాకలలో వుంటున్న రాజమ్మ అనే వితంతువువాటిని పీకడానికి వీలు లేదు. కోర్టు స్టే ఆర్డరు పొందాను, నం. 794/60 తేది 30-8-1984 అని చెప్పడం జరిగింది. ప్రత్యామ్నాయ స్థలాలు చూపించిన తరువాతనే ఈ పాకలను తీసివేయాలని చెప్పారు. హెడ్‌మాష్టరు, తన ఉపాధ్యాయులతో, అమాయకులైన పిల్లలతో ప్రొసేషన్‌తీసి తెలుగుదేశం డౌన్, డౌన్ అంటూ అరిచారు. రాజకీయాలు తీసుకు రావద్దు అంటే లోకనాథంగారు అక్కడే కొట్టడం జరిగింది. జ్యోతినాథ్‌ని కిడ్నాప్ చేసి తీసుకువెళ్ళడం జరిగింది. ఎక్కడో ఆశ్రమంలోపెట్టి, రోడ్‌మీద బట్టలు లేకుండా నడిపించి కొట్టడం జరిగింది. కాని హెడ్‌కానిస్టేబుల్ ఖురేషీపాషా వారిని పోలీసు స్టేషనుకు తీసుక వెళ్ళలేదు. ఆ హెడ్‌కానిస్టేబుల్ మీద చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. లోకనాథం రౌడీ ఎలిమెంట్స్‌ను చేరదీసి వారి ద్వారా అరాచకాన్ని సృష్టిస్తున్నారు. ఆనేక కేసులు వారిపైన పెండింగ్‌లో వున్నాయి.

The following are the cases against the Municipal Chairman Mr. Jyothinath in the II Police Station, Chittoor. 1) Cr. No. 313/77 u/s 147 and 324 IPC on 29-10-77 Jyothi and 4 others assaulted one Surendra of Santhapet and in the Court both parties effected compromise. 2) Cr. No. 23/78 u/s 302 IPC on 3-2-1978 at

re: Arrest of a watchman of Municipal High School, Santhapet, Chittor and Kidnapping of Sri Lokanadham Naidu at Chittor during the month of August, 1985

11.45 p.m. Jyothinath and 4 others kidnapped P. Rajarathnam and murdered him. The case was convicted in Sessions Court and finally acquitted by the High Court; 3) Cr. No. 200/81 307 IPC on 14-12-1981, Jyothinath attempted to commit murder one Lokanathan of Bazaar Street, Chittoor by hitting him with a jeep. The case ended in acquittal. 4) Cr. No. 27/85 u/s 342 and 323 IPC-on 14-3-1985 Jyothinadhan and 3 others kidnapped one Municipal Councillor Suryanarayana and attempted to commit murder. The case is pending traial in the Court; 5) Cr. No. 108/85 u/s. 147 148 and 427 IPC-- On 2 8-1985, Jyothinath and 30 others went and pulled out hut of one Rajamma, a poor widow who is aged about 70 years; 6) Cr. No. 182/85 u/s. 307 IPC at Chittoor I town police station - on 2-8-1985 Jyothinathan kidnapped one Lokanatham Naidu and attempted to murder. Jyothinathan is also facing trail under Security Act before Mandal Revenue Officer' Chittoor.

Cases pending in 1 Town Police Station, Chittoor; 1) Cr. No. 268/82 u/s. 107 Cr.P.C., Security Act before Revenue Mandal Officer, Chittoor, because of Rowdy and Goonda Activities; 2) Cr. No. 229/82 u/s. 365 IPC - Jyothinadh kidpanned one Municipal Councillor Mr. Raja.

Sri P. Ramachandra Reddy: Sir, on a point of order. No Member can read a statement in the House unless you permit him. Did you permit him? Secondly.........

(Interruptions)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : లోక్‌నాథ్ కిడ్నాప్ చేయడం కొత్తకాదు. గతంలో కూడ రౌడి ఎలిమెంట్స్‌గా వ్యవహరిస్తున్నారు. తన సహచరులతో కలిసి గూండాయిజం చేస్తున్నారు. అసలు విషయాన్ని తప్పుదారి పట్టించడానికి శాసన సభ్యుడు తన కారును డామేజి చేశారని తన కొడుకును కొట్టడానికి ప్రయత్నం చేశారని చెబుతున్నారు, అక్కడ హెడ్ మాస్టరు ఏ విధంగా ప్రొసెషన్ తీశారో తీసిన ఫొటోలు వున్నాయి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : 2 కాంట్రోవర్షియల్ మేటర్స్‌ని 329 గా అలా చేసేటప్పుడు.......

re : Arrest of a watchman of Municipal High School Santhapet, Chittor and kidnapping of Sri Lokanadham Naidu at Chittor during the month of August, 1985

(Sri Kudipudi Prabhakara Rao stood up to speak)

Sri K. Vidhayadhara Rao (Chintalapudi) : Sir, on a point of order.

Mr. Speaker : I am requesting him to say something.

Sri K Vidhayadhara Rao (Chintalapudi) : Sir, my point of order is, can a person, who is not a signatory to the notice under Rule 329, participate in the discussion ? I object the interference of the Deputy Leader of Opposition.

Mr. Speaker : He wants to mention something and I must hear him He is very anxious to say something and it is not about this subject under Rule 329. I am not allowing him.

శ్రీ ఎన్. అమరనాధ్‌రెడ్డి : 329 నోటీసుమీద గత 20 సంవత్సరాలలో రానటువంటి వాగ్వివాదం ఈనాడు వచ్చింది. ఈ సంతకం దారులలో రెండు రకాల భావాలు చెప్పాలనేవారు వున్నారు. రెండు 329 నోటీసులను క్లబ్ చేశారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి అక్కడున్న విషయాలను చెప్పడానికి మొదట నోటీసు యిస్తే దానిని కాకుండా అధికార పక్షములో వున్నవారు నోటీసు యిస్తే ఈ రెంటిని క్లబ్ చేసారు. లోక్‌నాధకుని కిడ్‌నాప్ చేశారనేది ఒకటి. హెడ్‌మాష్టరును, వాచ్‌మన్‌ని కిడ్‌నాప్ చేశారనేది ఒకటి. ఈ రెండు యిస్యూలను క్లబ్ చేయడంవల్ల ఈ వాగ్వివాదం వచ్చింది. ఈ విధంగా క్లబ్ చేయడం సంప్రదాయంకాదు. ఆ సంప్రదాయాన్ని వదులుకోవాలి. లేకపోతే ఇటువంటి టెన్షన్స్ వస్తాయి. సిగ్నేటరీస్ ఎవరైతే వున్నారో వారే చెప్పాలి.

Mr. Speaker : What I do is I will make it two and it will be posted again.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఈ రెండింటికి సంబంధించి సమాధానం చెబుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఒక ఇస్యూ సభ్యుల దృష్టికి వచ్చినపుడు ఒక్కొక్కరు ఒక విధంగా ప్రెజంట్ చేస్తారు. నేను రెయిజ్ చేసేది కరెక్టు అనుకొని నేను ఒక విధంగా ప్రెజెంట్ చేస్తాను. అదే ఇస్యూను మరొక సభ్యుడు ఇంకొక

విధంగా తీసుకొని నోటీసు యిస్తారు. ఈ రెండు ఇస్యూలు ఒకటే అని తమరు అనుకొన్నపుడు ఈ రెంటిని క్లబ్ చేయవచ్చు. దానివల్ల సభ టైము వృథా కాకుండా వుంటుంది.

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి : ఇవి వేరె వేరేసబ్జెక్ట్సు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : వేరువేరు అని స్పీకర్ గారు అభిప్రాయపడితే వేరు చేయవచ్చు. ఒకటే సబ్జెక్ట్సు అన్పిస్తే క్లబ్ చేయవచ్చు. క్లబ్ చేయడంలో తప్పులేదని నా మనవి.

Dr. Y. S. Rajasekhara Reddy : I have a point of submission Speaker has taken cognizance of the situation and has given his ruling that this subject will be split into two.

మా మెంబర్సు ఇచ్చిన నోటీసును సెపరేటుగాను, వారిచ్చిన నోటీసును సెపరేట్ గాను చేస్తామన్నారు.

I will be brought up during the next few days. Okay Sir.

ఒక మెంబరు మాట్లాడుతూ ఇంకొక మెంబరు మీద ఎలిగేషన్స్ చేశారు.

Sri K. Vidhyadhara Rao: The allegation was not on a member.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఒక మెంబరు మాట్లాడుతూ ఇంకొక మెంబరుమీద ఎలిగేషన్స్ చేశారు. ఈ సబ్జెక్టు ఎటూతిరిగి యిక్కడ చర్చకు వస్తుంది. వారు మరల మాట్లాడే అవకాశం వుంటుంది. రిప్లయి చెప్పడానికి అవకాశం వుంటుంది. ఆ మెంబరు చేసిన ఎలిగేషన్స్ మొత్తం రికార్డ్సునుంచి తీసివేసి ఇంకొక రోజున ప్రోపర్ పెర్స్పెక్టివ్ గా తీసుకువస్తే బాగుంటుంది.

Sri P. Ramachandra Reddy : I want one clarification from you Sir. The entire trouble arises when a question of a member is replied by another member. I wish Mr. Buchaiah Choudary join the Cabinet and reply. Therefore, nobody whether from this side or from that side should not reply. We are not supposed to answer and the Minister alone is competent to answer. If we adhere to this, much trouble can be avoided

re : Arrest of a Watchman of Municipal High School, Santhapet Chittoor and Kidnappingof Sri Lokanadham Naidu at Chittoor durin the gmonth of August, 1985.

Sri G. Buchaiah Choudary : (Rose to speak)

Mr. Speaker : He has already asked something. I must reply him. Then, you will be given a chance. Every day generation of heat is not good. He has expressed his views (turning to Sri P. Ramachandra Reddy) and it is not as though he is representing a Minister. Every member will be given an opportunity to discuss. There is a conflict between the issues, and so, I will postpone this.

శ్రీ వసంత నాగేశ్వరరావు : అధ్యక్షా, చెప్పడానికి నన్ను కూడా అలా చేయండి. ప్రభుత్వ పక్షాన ఈ సమస్య అంతా ఒక్కటే. దానికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను. దయచేసి దీనిని పోస్టుపోను చేయవద్దని నా మనవి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : సెపరేట్ చేస్తామని అంగీకరించి తమరు రూలింగ్ యిచ్చారు.

When you allow him to talk, you must allow all others to talk You have given the ruling and you have split it.

Sri K Vidhyadhara Rao : With due respect to the Chair· We are also members sitting on the Treasury Benches. We would like to make our views clear to you Hon'ble Speaker. After hearing one side of the case, if a ruling is given, a great injustice is done to us Therefore, after hearing both the sides, you give a ruling.

Sri Kudipudi Prabhakara Rao : He is making aspersions out the Chair. It should be expunged from the Proceedings.

Sri K. Vidhyadhara Rao: This is one of the same inciden because these are events which have taken place on 2-8-1985 and 3-8-1985.

Sri R Changa Reddy. (Interruption)

Mr. Speaker: Please listen to him. Now, there is no reason for generating heat unnecessarily. Things are going on peacefully. Let us continue the same atmosphere. Because Budget important one point No. 1. We have already exceeded one hour

All the opposition leaders are there when we have decided that so much time should be allotted to such and such a question. At the request of the members we have been asking them and telling them. Now, already time is over. If some members ask the questions what we have decided is, I will hear him and also hear them. So, the question of conflict does not arise. Every body is anxious to be heard. You please tell me what are the objections for having it simultaneously or separately ?

10.00 a.m శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, తమరు లోగడ ఒక రూలింగు యిచ్చారు ఒక క్వశ్చన్ డిస్కషనులో వుండగా అనుబంధ క్వశ్చన్ పూర్తి అయ్యేవరకు క్వశ్చన్ అవరు టైము అయినా అది కంటిన్యూ కావాలని నా పాయింటు ఆఫ్ ఆర్డరుకు లోగడ రూలింగ్ యిచ్చారు. అదే విధంగా 329 టేకప్ చేయడం జరిగింది. ఇక్కడ ఒకటే సమస్య. కారణం ఏమంటే 2-8-1985 నాడు జరిగిన సంఘటనే. ఇది కేవలం వారు చెప్పినట్లుగా ఉదయం జరిగింది, అటెండరును అరెస్టు చేయడం సైకిల్ ఆఫ్ యిన్సిడెంట్సు లోకనాథం అనే తెలుగుదేశం కార్యకర్తను కిడ్నాప్ చేయడంగాని దాని తరువాత తెల్లవారి జరిగిన సంఘటనలో శాసనసభ్యులు చెప్పినట్లుగా ఒక కార్‌ను డామేజ్ చేయడంగానీ ఒకే సంఘటన గాబరెండు కలిపి ట్రీ తీసుకోవాలి. విడదీసి తీసుకోవలసిన అవసరం లేదు.

I request you to consider it as a single matter.

This was brought to your notice earlier also.

అది మీ దృష్టికి వచ్చిన తరువాత వేర్వేరుగా యిచ్చిన తరువాత వాటిని క్లబ్ చేయడం జరిగింది. దీనిని పూర్తిచేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : I will consider it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, చైర్‌కు అన్ని పవర్సు వున్నవి. చైర్ రూలింగు యివ్వవచ్చు. ఒకవేళ కన్సిడరు చేయదలుచుకుంటే మళ్ళీ చేంజ్ చేసుకోవచ్చు. కాబట్టి మీరు రూలింగు యిచ్చారు గాబట్టి ఫర్దరుగా మాట్లాడకూడదనేది ఏమీ లేదు. మెంబర్సు అభిప్రాయం తెలుసుకున్న తరువాత యు కెన్ చేంజ్ యువర్

డిసిషన్ ఆల్సో మీద అన్ని పవర్సు వున్నవి. ఇంతకు ముందు హౌస్‌లో వున్న ప్రొసీజరు ప్రకారం కామన్ సబ్జెక్టు వుంటే కలిసి తీసుకోవడంవల్ల టైము వేస్టుకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : రూల్ 329లో కాన్ఫ్లిక్టింగ్‌గా మాట్లాడుతున్న సందర్భం యీ శాసనసభలో 20 సంవత్సరాల నుండి లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : చాలా వున్నవి రికార్డు తీస్తే తెలుస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు : పాయింటు ఆఫ్ క్లారిఫికేషను సర్. ఇప్పుడు దీనిని టేకప్ చేశారా లేకపోతే పోస్టుపోన్ చేస్తున్నారా?

Mr. Speaker : I am postponing it.

## POINT OF INFORMATION

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఆరోగ్యం బాగాలేదు అన్నారు నిన్న, హౌస్ కూడ ఎడ్జర్న్ అయిపోయింది వారు స్టేటుమెంటు యిచ్చిపోతే బాగుంటుంది. ఎందుకంటే సుప్రీంకోర్టువారు చేసిన దానిమీద వచ్చిన అభియోగాల గురించి చాలా చర్చ జరిగింది. మీరు కూడ హౌస్‌ను ఎడ్జర్న్ చేయడం జరిగింది. అందుకని వారు స్టేటుమెంటు చేసిపోతే బాగుంటుంది. వారిని కోరవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు : అధ్యక్షా, ఢిల్లీలో జరిగినటువంటి ఆ సమావేశం చీఫ్ జస్టిస్, చీఫ్ మినిస్టర్సు లా మినిస్టర్సు కాన్ఫరెన్సు దానికి ఆయా రాష్ట్రాలవారు, వారికి ఉన్నటువంటి ఇబ్బందుల గురించి కొంత వారిచ్చిన ఎజెండామీద తెలియపర్చాలనే సమాచారం అందింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యిదే ప్రథమ సమావేశము యీ విధమైనటువంటి ఎగ్జిక్యూటివ్ జ్యుడిషియరీకి మధ్యన జరగడం అనేది గుర్తించి, మనకున్న సమస్యలు మన ప్రభుత్వపరంగా వుంటాయి గాబట్టి

వాటి విషయములో అక్కడ చెప్పాలనే వుద్దేశముతో నేను వెళ్ళానుగాని ప్రత్యేకంగా అక్కడ ఏ విధంగాను ప్రభుత్వ విధానాలను గాని ప్రభుత్వ సిద్ధాంతాలనుగాని ప్రభుత్వ నిర్ణయాలనుగాని ఏమీ తెలియపరచడం జరుగలేదని మీకు సవినయముగా మనవి చేస్తున్నాను. కేవలం యీనాడు మనకు జ్యుడిషియరీకి మధ్యన వున్నటువంటి సమస్యలు ఏమిటీ, ఏ విధంగా అవి పరిష్కరించుకోవడానికి అవకాశం వుంటుంది. దానికి ఏ విధంగా మన సమాలోచనలు అక్కడ అందజేస్తే బాగుంటుందనే అభిప్రాయముతో నేను, గౌరవనీయలా మినిస్టరుగారు వెళ్ళడం సంభవించింది. ఆ వుద్దేశముతో వెళ్ళాముగాని మరేదికాదు. నేను అక్కడ ఏమీ స్టేటుమెంటు అనేది యివ్వడం జరగలేదు. నా స్పీచ్ యివ్వడంజరిగింది. ఆ స్పీచ్ కాపీనికూడ అందరికిఅందించడం జరిగింది. ఇది సిద్ధాంతపరమైనటువంటి ఒక స్టేటుమెంటు కాదు. నేను, రాష్ట్రప్రభుత్వం జ్యుడిషియరీ మధ్యన వున్నటువంటి సమస్యలు ఏవైనావుంటే యిబ్బందులు ఏమైనా వుంటే అవి చెప్పడానికి వెళ్ళాను తప్ప మరి ఏ విధంగాను యీ గౌరవనీయ హౌస్‌ను అగౌరవపరచడంగాని, వారికి తెలియకుండా కొత్త విధానాలను అక్కడ చెప్పడంగాని ఏమీ జరగలేదని అందరికి మీ ద్వారా సుస్పష్టం చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏ విషయము కూడ డైవల్జు చేయలేదు. నా మైండ్‌ను స్పెలవుట్ చేయలేదు, యీ హౌస్‌కు చేసిన ప్రామిస్‌కు భిన్నంగా పోలేదు అన్నారు. అటువంటప్పుడు పేపరులో వారి అభిప్రాయముగా ఎక్స్‌చెకర్‌కు ఎంతో నష్టం వస్తుంది, పేదవారికి ఎంతో అన్యాయం జరుగుతుంది అని వారు చెప్పినట్లుగా పేపరులో వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఆ విధంగా చెప్పి వుండకపోతే వెంటనే ఆ పేపరులో వచ్చిన దానిని ఖండించడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు.

మిస్టరు స్పీకరు : వారి స్పీచ్ కాపీలను సర్క్యులేట్ చేశాముగదా.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : వారి స్పీచ్ కాపి మాకు సర్క్యులేట్ చేయబడలేదు. ఒకవేళ ముఖ్యమంత్రిగారు ఆ విధంగా చెప్పి వుండకపోతే ఆ ప్రెస్‌లో వచ్చిన దానిని ఖండించవచ్చు గదా. అది మిస్‌లీడింగ్ ది పబ్లిక్ అని చెప్పవచ్చు. ఆ విధంగా ఎందుకు చేయలేదు? ఆ విధంగా చేయిస్తారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : సర్, మై పాయింటు యీజ్ వెరీ స్పెసిఫిక్. అది గాని నిజం కాకపోతే - వారు చెప్పింది - ఎక్స్‌చెకర్ లాస్, పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందనే మాట వారి పుద్దేశము కాకపోతే, పేపర్స్ మిస్‌కోట్ చేస్తే వారు దానిని ఖండించి, పేపరులో పొరపాటుగా ప్రచురించారని వారు ఎందుకు స్టేట్‌మెంటు యివ్వకూడదు ?

(ఇంటరప్షన్)

Mr. Speaker : There will not be question and answer on the Statement. You know that.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : పేపర్సు అన్నీ మా టేబుల్ మీద పెడుతున్నారు. అలాంటప్పుడు వారి స్పీచ్ కాపి విజియస్ హౌస్‌లో ఎందుకు పెట్టారు. యిక్కడే పెడితే సరిపోయేది గదా.

Mr. Speaker : Now, I have asked them to supply here itself.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. సభాధికారము క్రిందకు వస్తుందా సభను అగౌరవపరిచే దాని క్రిందకు వస్తుందా అంటే ఆ ఉపన్యాసంలో సభను అగౌరవపరిచే విధంగా వుందని నేను అనుకోవడం లేదు, మా పార్టీ అనుకోవడం లేదు. ఎందుకు అని అడగవచ్చు. పిలిచింద ఆల్ యిండియా లెవలులో కాన్ఫరెన్సు - న్యాయశాఖ మంత్రులు, చీఫ్ జస్టిస్, సుప్రీమ్ కోర్టు జడ్జీలు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. సమావేశము పిలిచి నప్పుడు యిక్కడ చెప్పకుండా అక్కడ ఎందుకు చెప్పారంటే, అక్కడికి పోయి ఆయన అభిప్రాయం వెలిబుచ్చడానికి గాకుండ దేనికి పోతారనేది ప్రశ్న. అందుకని ఆ విధంగా అభిప్రాయం వెలిబుచ్చడములో మన శాసనసభను అగౌరవపరచడం గాని శాసనసభకు లోటు వస్తుందనేది కాదు. రెండవ అంశం. కోర్టుధిక్కారం ఏమీ లేదు అనుకుంటున్నాము ఆ ఉపన్యాసములో - ఎందుకంటే, కోర్టు తీర్పును నేను అమలు జరుపను అని ఆ స్టేటుమెంటులో లేదు. ఒక సమస్య ఏమి వస్తున్నదంటే - పేద ప్రజల పైన భారం పడుతుంది. వారికి వచ్చేది పోతుందనే ఒక మాట మన స్టేటుకు సంబంధించి ఉదహరించారు. దానివల్ల యితరులు అపార్థం చేసుకోడానికి

కోడ్పడుతుంది. ఎందుకంటే వుద్యోగుల విషయంలో యింతవరకు ఏదో పోతుందనే అనుమానం కలిగించే విధంగా వున్న దానిని ఆ ఉదాహరణ ద్వారా అపార్థం చేసుకోడానికి అవకాశం కల్గిస్తున్నదనేదే మేము చెప్పదలచుకున్నది.

దానిని ఆ విధంగా ఉదహరించకుండా ఉంటే బాగుండేది. కాని ఈ స్టేట్‌మెంటు ఇవ్వడంవల్ల కంటెంప్టు ఆఫ్ ది కోర్టు అనికాని అంసెంబ్లీ గౌరవానికి భంగం కలుగుతుందని కాని మేము అనుకోవడం లేదు. 15వ తేదీలోగా ఆ జడ్జిమెంటును ఏ విధంగా అమలు చేస్తామనే విషయంలో స్టేట్‌మెంటు చేస్తామని అన్నారు. అటువంటి సందర్భంలో పేద ప్రజల మధ్య, ఉద్యోగుల వేతనాలమధ్య ముడి పెట్టడం అనేది వారికి, వీరికి తగాదాలు పెట్టే పరిస్థితి అవుతుంది. అది మంచి పద్ధతి కాదు. 15వ తేదిలోగా స్టేట్‌మెంటు చేస్తామని అన్నారు కనుక ఆ స్టేట్‌మెంటు చేయాలి. ఢిల్లీలో అనడం తప్పు అనేది కాదు. ఈ ఒక్క భాగం పేద ప్రజలకు ఉద్యోగుల జీతాలకు ముడిపెట్టే పద్ధతి సక్రమమైనది కాదని మా వాగ్దీవారం అనుకొంటున్నాము. ఇది శాసనసభకు ఏ విధంగాను అగౌరవం కలిగించదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో జరిగినటువంటి న్యాయమూర్తుల, ముఖ్యమంత్రుల సమావేశంలో చేసిన ఉపన్యాసం అసంబద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఈ శాసనసభలో ముడిపెట్టి ఈ శాసనసభకు తెలియకుండా ఈ శాసనసభలో ఒక స్టేట్‌మెంటు ఇస్తానని వాగ్దానంచేసి దాని విషయాలు యిక్కడ చెప్పకుండా అక్కడ వారు స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పడంవల్ల శాసనసభలో కూడా శాసనసభ అధికారం తీసుకోవచ్చునని అక్కడ చెప్పడంవల్ల అది మన శాసనసభలో చర్చించకుండా చెప్పడంవల్ల, పేద ప్రజలకు ఖర్చు పెట్టవలసిన డబ్బు ఉద్యోగస్థుల మీద ఖర్చు పెట్టేతీర్పు ఇచ్చిందని తీర్పుపైన విమర్శించడం అసంబద్ధంగా ఉంది. 15వ తేదీలోగా హవుసులో స్టేట్‌మెంటు ప్రకటిస్తామని చెప్పి స్టేట్‌మెంటు చేయకుండా ఢిల్లీలో విమర్శించడం అసంబద్ధంగా ఉంది. అది కంటెంప్టు ఆఫ్ ది కోర్టు అని నేను నిన్న కూడా నా ఉపన్యాసంలో చెప్పలేదు. అది అప్రస్తుతంగా ఉంది. అది ఉచితంగా లేదు. ఈ శాసనసభలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ముందు వివరించకుండా వారు అక్కడ చెప్పారు. జడ్జిమెంటును విశ్లేషణచేస్తూ ఒక జడ్జి చెప్పారు. శ్రీ చిన్నపరెడ్డిగారు కాకుండా రెండవ జడ్జిగారు చెబుతూ ఉభయపక్షాల వాదన సమతూకంగా కనిపిస్తున్నది. అయితే నేను న్యాయంవైపు చూస్తాను కాని చట్టాన్ని పట్టుకొని ప్రేలాడదలచుకోలేదనే పద్ధతిలో

ఆయన చెప్పారు. అదే మాట ఉటంకించి ముఖ్యమంత్రిగారు అక్కడ ప్రశ్నించారు. రెండు ప్రక్కల న్యాయం ఉందని చెబుతూ చట్టం ప్రక్కన నిలబడాలి కాని న్యాయం పక్షాన నిలబడతానని చెప్పడంవల్ల మాకు నష్టం జరిగింది. పేద ప్రజలకు ఖర్చుపెట్టవలసిన డబ్బు ఉద్యోగులకు ఖర్చు చేయవలసి వస్తున్నది. ఇటువంటి సున్నితమైన సందర్భాలు వచ్చినప్పుడు మీరు తీర్పు యిచ్చే పద్ధతి వినియోగించుకోకుండా ఏ శాసనసభకో, ప్రభుత్వానికో వదిలిపెడితే బాగుండేదని వారు చెప్పారు. విమర్శించే అధికారం వారికి ఉండవచ్చు. ఉద్యోగుల సమస్య ఇప్పటికి పరిష్కారం కాలేదు శాసనసభలో ప్రకటన చేస్తామని అన్నారు. కాని చేయలేదు. రిటైర్డు ఉద్యోగులు ఎదురు చూస్తున్నప్పుడు, శాసనసభలో మేము ప్రతిరోజూ ఎప్పుడు చెబుతారని అడుగుతూ ఉంటే ప్రజాప్రతినిధులమైన మాకు చెప్పకుండా ఢిల్లీలో చర్చించవలసిన విషయం కాదు ఇది. సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఉన్నటువంటి డిలేస్ దానికి కావలసిన బరువు బాధ్యతల గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. అవి బాగానే ఉన్నాయి మన రాష్ట్రానికి సంబంధించిన జడ్జిమెంటుపైన లోతుకు వెళ్ళి శాసనసభకు అధికారం ఇవ్వవచ్చు అని చెప్పడం మాకు చెప్పకుండా అసంబద్ధమైనదని మనవి చేస్తున్నాను. అది అసంబద్ధమైనదని ఇంప్రోపర్ అని, తొందరపాటు చర్య అని నేను మనవి చేస్తున్నాను. ఇటువంటి చర్యలవల్ల ముఖ్యమంత్రిగారి గౌరవం, రాష్ట్ర శాసనసభ గౌరవం, రాష్ట్ర ప్రజాస్వామిక యంత్రం గౌరవం బలపడదుకదా. బలహీన పడుతుందని మనవి చేస్తున్నాను. ఇందులో ముఖ్యమంత్రిగారు ఉద్దేశపూర్వకంగా చేశారని దురుద్దేశంతో చేసారని నేను చెప్పడం లేదు. ఏ తొందరపాటు జరిగిందో ఏమోకాని జరిగింది మాత్రం సంతుష్టికరంగా లేదు. సంతృప్తికరంగా లేదు. ఇదివరకే అసంతృప్తి కలిగినటువంటి వారికి మరింత అసంతృప్తిని కలిగించడానికి అపవాదు కల్పించడానికి పనికి వస్తుందని నేను ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. అందుచేత వారు ఏ పద్ధతులలో అయినా కాని ఈ అనుచితమైన వ్యాఖ్యానాలను ఉపసంహరించుకుంటే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు : సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు గురించి కామెంటుచేసే అధికారం ఎవరికైనా ఉండవచ్చు. మన దేశ చరిత్రలో ఎన్నో సందర్భాలలో చూశాము. రిటైర్ అయిన సుప్రీంకోర్టు జడ్జీలుకాని మరొకరు కాని సుప్రీంకోర్టు తీర్పులపైన విపరీతమైన విమర్శలు చేయడం జరిగింది. అది జరుగుతున్న విషయమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో సార్వభౌమాధికారం ప్రతి వ్యక్తికి

ఉంటుంది. దానిని మనం ఉపయోగించుకోవచ్చు. పదవీ విరమణ జరిగిన ఉద్యోగుల భవిష్యత్తు రొట్టె నేతిలో పడినట్లు అయిందని సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత అన్ని పత్రికలలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఈ హవుస్‌లో స్టేట్‌మెంటు చేస్తానని చెప్పారు. వారు స్టేట్‌మెంటు చేస్తారని ఆతృతతో చూస్తున్న సమయంలో ఇక్కడ చెప్పకుండా ఢిల్లీలో చెప్పడం సమంజసంగా కనిపించడం లేదని మా భారతీయ జనతాపార్టీ తరఫున మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారిని రెండు విషయాలు అడుగుతున్నాను ఈ కన్‌ఫ్యూజను ఇంకా కొనసాగకుండా ఉండటానికి ఉద్యోగులను ఇకముందు కంపల్సరీ రిటైర్‌మెంటు చేసే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయదని చెప్పాలి. రెండవది పదవి విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుయిటీ మొదలైన బెనిఫిట్సు వన్నింటిని అందిస్తామని ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నిన్న మేము ఈ విషయమై వాకవుట్ చేసాము.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) : అధ్యక్షా, నేను కొన్ని విషయాలు చెప్పాలనుకొంటున్నాను ముఖ్యమంత్రిగారు ఈ జడ్జిమెంటు విషయంలో స్టేట్‌మెంటు ఇస్తామని చెప్పారు.

అయినప్పుడు శాసనసభలో వారు ఇవ్వగలిగిన స్టేటుమెంటు - ఈ జడ్జిమెంటు సందర్భం ఏమిటి అనేది అందరూ తెలుసుకోవలసిన అవసరం ఉంది. సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు రాజ్యాంగం ఆర్టికల్ 141 ప్రకారము మనము అందరం ఆమోదించవలసి ఉంటుంది. వారు ఏ స్టేట్‌మెంటు ఇచ్చినా సుప్రీం కోర్టు తీర్పు ధిక్కరించే పద్ధతిలో యిచ్చే వీలులేదు. న్యాయమూర్తులు జడ్జిమెంటు ఎలా ఇచ్చారు- దానివల్ల పేదవారికి ఎలా నష్టం జరిగింది - ఆ విషయాలు ఆర్టికల్ 211 ప్రకారం శాసనసభలో మాట్లాడుకునే వీలులేదు. న్యాయమూర్తులు ఎలా తీర్పు ఇచ్చినా - ఈ శాసనసభలో మాట్లాడుకునే అవకాశం ఆర్టికల్ 211 ప్రకారంలేదు. ముఖ్యమంత్రి ఏ స్టేటుమెంటు ఇవ్వవచ్చు - సుప్రీంకోర్టు తీర్పు రెండు, మూడు పద్ధతులలో Implement చేయవచ్చని చెప్పింది - అందర్నీ రీఇండక్టు చేయవచ్చు, లేక కొందరిని చేయవచ్చు లేదా అందరికి జీతాలు ఇవ్వవచ్చు అని వాటిలో ఏది చేస్తారు అని ఆలోచించి-ముఖ్యమంత్రి ఇంప్లిమెంట్ చేయడంలో ఎడ్మినిస్ట్రేటివ్‌గా ఎక్స్‌చెకర్ విషయంగా ఎలాఉంది-వారు స్టేట్‌మెంట్ చేయగలుగుతారు గానీ-వారు ఢిల్లీలోచెప్పిన విషయాలలో-ఇంప్లిమెంట్ చేయడం విషయం ఏమీ చెప్పలేదు. వారికి ఏ స్టేట్

మెంట్ ఇచ్చే హక్కు ఉందో-అది ఢిల్లీ కాన్ఫరెన్సులో రాలేదు. Constetutionను మనంఅందరంకలిసి అమలుచేయవలసిఉంటుంది-లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడీషియరీ ఉంది. ఇవి ఒక అవగాహనతో పనిచేయవలసి ఉంటుంది. అలా పనిచేయడంలో ఎగ్జిక్యూటివ్‌కు ఎలా ఇబ్బంది వస్తుంది-కోర్టులు ఇస్తున్న తీర్పులవల్ల ఎగ్జిక్యూటివ్‌కు ఎలా ఇబ్బందులు వస్తున్నది అని చెప్పవలసి వచ్చినప్పుడు - ఆ ఫోరం మాత్రమే సరైందిగానీ ఈ సభ కాదు. ఇబ్బందులు ఏమి ఉన్నాయి అనేది చెప్పుకుంటే-ఇక ముందు డైరక్టివ్ ప్రిన్సిపల్స్ దృష్టిలో పెట్టుకుని ఎలా చేయాలో పరిశీలించడానికి వీలుంటుంది. భగవతిగారు ఇక్కడి హైకోర్టుకు వచ్చినప్పుడు చెప్పారు - ఈ రాజ్యాంగం ఎలా అమలు చేయాలి అని వచ్చినపుడు-మధ్యప్రదేశ్‌లో ట్రయిబల్స్‌ను చూడకముందు ఒకలాగా అనుకున్నా చూసిన తరువాతరాజ్యాంగాన్ని అమలుచేయడంలో ఎలా ఇంట్రప్రెట్ చేయాలనే వారిభావనను వారు మార్చుకున్నారు. ఆవిషయం ముఖ్య మంత్రిముందు స్పీచ్‌లోచెప్పారు. డైరక్టివ్ ప్రిన్సిపల్స్, పార్టు 4 రాజ్యాంగంలోఉన్న ఆదేశాలు దృష్టిలో పుంచుకొని ఇంటర్‌ప్రెట్ చేయడానికి జడ్జీలకే అవకాశంఉంది .ఆ విషయాలు గురించి మాట్లాడాలంటే ఆ ఫోరంలో చీఫ్ మినిస్టర్సు, జడ్జెస్ కాన్ఫరెన్స్‌లో తప్ప ఇక్కడ మాట్లాడేవిషయం కాదు. ఇక్కడ మాట్లాడవలసిన విషయం అక్కడ మాట్లాడితే సభా హక్కులకు భంగం తప్పు అనవచ్చు. అది ఇక్కడ మాట్లాడవలసిన విషయం కాదు. అక్కడ మాట్లాడవలసిన విషయాలు కనుక వారు ఈ పద్ధతిలో మాటాడటం సంపూర్ణంగా సమంజసం. దానిని సభా హక్కులకు భంగంగా చెప్పారనడానికి లేదు విమర్శించే వీలులేదు. ఆర్టికల్ 211, 141 చూసినా అమలు విషయంలో ఏ పద్ధతిలో ముఖ్యమంత్రి ఇక్కడ సభలో చర్చించగలమని అని ఆ విషయం అక్కడ ప్రకటన చేస్తే వారి స్టేట్‌మెంట్ అసమంజసమని చెప్పవచ్చు. కాని ముఖ్యమంత్రి ఇక్కడ ఇవ్వవలసి ఉన్న స్టేట్‌మెంటు అక్కడ ఇచ్చారు అనడం సమంజసం కాదు. ముఖ్యమంత్రి చీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్సులో చెప్పినది ఏమాత్రం సభా హక్కులకు ఏవిధంగాను భంగం కలిగించలేదు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం. నరశింహులు (ఆలేర్) : అధ్యక్షా, ముఖ్యమంత్రి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు-దానికి సంబంధించిన వివరాలను-ఉద్యోగుల విషయంలో-15వ తేది లోపల-సుప్రీంకోర్టు ఆదేశాలను మేము అమలు చేస్తాము-కాని దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ 15వ తేదీలోపల ఇస్తాను అని ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పడం

జరిగింది. ముఖ్యమంత్రికి న్యాయస్థానాలపట్ల అత్యంత గౌరవం ఉన్న మాట మీకు తెలుసు. రాజీవ్‌గాంధీ ప్రధాన న్యాయమూర్తులకు ధర్మ రక్షకులకు రీ ఓరియంటేషన్ కోర్సు పెడతాము అంటే - ఆ సంగతి ఒకసారి పరిశీలించగలిగితే వారు న్యాయస్థానములు ఏ దృష్టితో చూస్తున్నారో మరొకసారి ఆలోచించేటటువంటి విషయం.

(ఇంటరప్షన్స్)

ఈనాడు ఇక్కడ చెప్పాలనేటటువంటిది....

(interruptions)

మన ప్రధానమంత్రి చేసిన ప్రకటన ఒకసారి చూస్తే....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ అర్డర్. నేను ఇదే సభలో ఒక చర్చ సందర్భంగా ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యల గురించి మాట్లాడితే మీరు వారించడం జరిగింది. ప్రధానమంత్రి ఏమి మాట్లాడినా ఈ సభలో ప్రస్తావించకూడదని ఆదేశం మీరు ఇచ్చారు....

(ఇంటరప్షన్స్)

ఇది మీ దృష్టికి తీసుకవస్తున్నాను. మీరు ఇచ్చిన రూలింగ్ ఇక్కడ కూడా వర్తింపచేయండి.

Sir, here I submit once again about the Police. The function of the Police is very very complicated one and more particularly in the welfare state, and more particularly in the secular state, that too in the democratic states, the Police function is very complicated one and here as to how we have to train the Police Officers and as to how the Police hierarchy should be to the expectations of the people means we have to develop our own standards. That is needed. When the socio-economic and political strains are there day in and day out on the police officials, how are they to withstand? How have they to work?

I submit this, because economic programmes are being taken up. When economic programmes are being taken up, how those problems are being faced by the Police? Economic and social problem means, when harijans are being deprived of their rights it is

a social problem. They also pose as a complicated problem to the Police. Like wise the political problem How they have to function in the elections? How they have to function independently and effectively? These are also their problems. From social point of view when harijans and caste people clash together, how they have to take sides? Because they are also members of the society That being the case, I submit Sir, that to function, as a Police man, It is very very difficult job and the being the case, under under political influence, they do work. Then this effectiveness of the police and the independent function of the police is eroded.

(Sir, I feel the Hon'ble Home Minister is very conscious about his functions and he will feel that the suggestions from the opposition benches are always welcome by him)

The police has to face certain odd jobs. Particularly they have to face factions type of crimes, more particularly as we are facing in the Royalaseema. Our M L As are also the victims for that such as Mr. Masala Eeranna and Mr. Rambhupal Reddy. There are glaring incidents wherein due to factions which have entered into polics, fictitious elements have entered into politics or they have taken the shelter of the politics and due to that, now, our M.L A's life itself is now in danger and that now they require safety, security etc., Now we are seeing that Kurnool and Cuddapah Legislators are provided armed escorts with them and that is not a good augury and that is not a good situation wherein we have to appreciate this Government or the functioning of this Ministry. We feel that no body should have such a security and such a gun-man at his command. What we except is that everybody should move freely and frankly throughout the State That is our aim. For that being the case, I submit to the Government to take stringent action against those culprits, against those factious groups in Royalaseema District wherein punitive police have to be posted there, due to which and through which we can curb their criminal activities and

we can curb their nefarious activities, for which, murders, loots and arsons are taking place day in and day out, That much be curbed there.

I also submit that the Extremists are the menace now-a-days In the last five years, the activities of extremists are going unchecked In Karimnagar, Nizamabad, Adilabad and in Warangal, we are noticing a number of murders every day Every day we are noticing in the papers that the extremists are murdering those innocent citizens, are cutting their limbs, their hands and their legs are being amputed. Likewise the extremists are now gaining ground in our state and that her to the charged.

What I submit is that our Police Administration and our Law and Order problems should not being considered in isolation. Throughout India, violence is once again taking its ugly face. And that being the case, in Punjab, Assam, Gujarat and in a number of States, violence is being practiced by our youth.

When that being the case in our State itself, the activities of the extremists are increasing day in and day out and they have to be curbed and for that I submit here, that our Government have taken certain measures but they are not adequate measures in fact extremists have to be wiped out from the scene of Andhra Pradesh.

Regarding the communal disturbances, whatever the communal disturbances have taken place last year and during the last 3 years, that is the tenure of this Government, they are the scars on the face of this Government They are the black scars. On the main streets of Hyderabad, a number of houses and commercial complexes were ransacked. They have been looted and hundreds of people were put to murder; and our city, which was a peaceful city, has been named as a curfew city. That being the case, I submit that effective steps have to be taken to control

Treasury and Accounts Administration.
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous.
Police Administration.
Jail Administration.
Fire Services.
Stationery and Printing Department.
Administration of Justice.

communal clashes Because our State is a secular State. When our State is a secular State, minorities i.e. Muslims and Christians have to be given complete protection and they have to be given complete assurances that their lives and properties would be safe-guarded in this state ; and then only we would be successful in achieving the dream of a Welfare State and Secular State ; we also feel that there is lot of labour unrest. Number of bundhs are there, Number of lock-outs are there and number of firings were taken place during this tenure. Likewise, student's unrest is there. Daily we are seeing that a number of students are taking processions and organising strike-calls and for the also, the Telugu Desam Government is claiming that the student's problem were solved. But I feel Sir, that the Telugu Desam Government has utterly failed in solving the student's problems.

The last point which I submit is that a number of atrocities are committed by Police by torturing the innocent citizens in the custody of the police. Rapes are also being committed in the police custody and now what we feel is that a free hand has been given to the Police to torture the innocent people and in the last month we have noticed that the lorry owners have called for a bundh. What for Sir? The only demand they have taken to the Government is that the lorry owners are being tortured everyday to give maamools; and that being the case there was a total bundh in the Hyderabad city; and that is an eye-opener for this police administration.

Sir, liquor dens, gambling dens and brothel houses are thriving in this Government.

Further, Sir, now that the Mandal Systems are being introduced and as every mandal requires one Police Station, we have to open a number of police stations. Merely opening police stations will not help. Already, in our State, the Police ratio to the population is very high. Because here, the Police: Population is 1: 1000

to 1100. That is our police population ratio. One police is for 1000 population; and due to this mandal system, our Hon'ble Minister has given a statement that every police station will be provided with one S.I., one Head Constable and 6 Police Constables and that area and mandal will be having 40,000 to 50,000 population which means that eight police personnel had to man 40 to 50 thousand population that means one constable is for 5 to 6 thousand population. I feel that this force is not adequate and this force is not proper to give security and protection to the economically weaker sections and socially oppressed people.

Sir, for preservation of peace, the Police had to have a lot of responsibility and I am sorry to point out that the Police due to their ineffectiveness always, the military had to be called for and the calling for military to help the police is not a good augury and it is not a good situation and nobody appreciates if the Law and Order problem could be handled by the military men. What we expected by this Ministry and from this Government is that the Police should be strenghthened by giving them the Modernised Police Scheme which is already there from 1980-81. These schemes are being there, wherein the police personnel are being given and provided all transport facilities Vehicles are being placed at their disposal. Now you have seen in the same Report of the Hon'ble Minister that there are 259 posts of Circle Inspectors. Out of that, they have provided only 200 and odd vehicles to them and wherein he has promised in his statement that every police station would get a vehicle to man that police station to curb the evil, to book the culprits and to maintain Law and Order. What I submit is that now the Police is required a number of amenities for them. For strengthening each Police station, each requires a vehicle. It should be equipped with wire-less sets. All Police Station needs a telephone. Every Police Station requires its own building. Quarters have to be provided to the police men. Better service conditions means, better emoluments. Now every police

Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and Other Miscellaneous
Police Administration
Jails Administration
Fire Services
Stationary and Printing Department
Administration of Justice

should be the criteria for our Police department Unless we will not give them better emoluments, how can they function properly, effectively and above corruption ?

Sir, only H. S. C. passed candidates should be recruited for police constabulary posts

میں ایک چیز عرض کرونگا۔
نہ سمجھوگے تو مٹ جاؤگے تلگو دیشم والو
تمہاری داستاں نہ ہوگی داستانوں میں

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు) : అధ్యక్షా, యీ రోజు హోం శాఖ 12 30 p m మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండుకు మద్దతుయిస్తూ కొన్ని విషయాలు తెలియజేస్తున్నాను. మీకు తెలుసు అధ్యక్షా, 1983 జనవరిలో అధికారంలోకివచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నందమూరి తారకరామారావుగారు పదవీ స్వీకారం చేసిన తరువాత రాష్ట్రంలో దాదాపుగా రౌడీయిజంగాని, ఏంటి సోషల్ ఏక్టివిటీస్ అన్నీ కూడా సరియైన పద్ధతిలో కంట్రోలు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడం జరిగింది, మా కృష్ణా జిల్లాలో అక్కడ వున్నటువంటి పరిస్థితుల్లో-అక్కడ బాధ్యతగల ఎస్పి వుండి. ఏంటి సోషల్ ఏక్టివిటీస్‌గాని, గాంబ్లింగు గాని, బొత్తరుగాని వీటినన్నిటిని అరికట్టి, విజయవాడ పట్టణాన్ని ప్రశాంతపరచి యీరోజు అక్కడ లా అండ్ ఆర్డర్ మెన్‌టేయిన్ చేస్తూ సరిగా నడిపిస్తూ వున్నారు. అంతే కాకుండా, యిక్కడ కొన్ని కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినప్పటికి కూడా యీరోజు హైదరాబాదు సిటీలో కూడా ఎటువంటి గొడవలు లేకుండా జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో యింత ప్రశాంత పరిస్థితి కాపాడుతున్న పోలీసుకు కావలసిన, న్యాయమైన కోరికలు కొన్ని ఉన్నాయి. వాటిని తీర్చవలసిన పరిస్థితి వుంది. కానిస్టేబుల్స్ వున్నారు, వారిలో గ్రూప్ ఫోర్ కూడా వున్నారు. వారిని యీ గ్రూప్‌లోంచి గ్రూప్ 3లోకి మార్చి గుర్తింపు యివ్వాలని చెపుతూ, అంతేకాకుండా, యీ రోజు రాష్ట్రంలోవున్న ఎస్‌ఐ ఇతర పోస్టులకు సరియైన పోలీసు సిబ్బందిలేక, సరియైన ఆఫీసర్సు లేక ప్రజలకు

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jails Administration
Fire Services
Stationery and Printing Departmens
Administration of Justice

దగ్గర సంబంధంగలిగి, అందుబాటులో లేనటువంటి పరిస్థితి వుంది. కాబట్టి ఖాళీగా వున్న ఎస్ఐ, ఇతర అన్ని పోస్టులను కూడా భర్తీచేసి ప్రజలలో శాంతిభద్రతలను కాపాడి ప్రజలతో సత్సంబంధాలువుండే విధంగా తొందరగా రిక్రూట్‌చేస్తే బాగుంటుంది. విజయవాడ పట్టణం మొట్టమొదట కార్పొరేషన్ అయింది. పోలీసు కమీషనర్‌ను వేస్తాంఅని ఎప్పుడో స్పీకర్‌గారు ప్రకటించారు. కమీషనర్‌ను వేయకుండా దాదాపు 2 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వచ్చింది. ఈ సంవత్సరం అయినా, యీ శాసనసభలో అయినాసరే బిల్లుతెచ్చి తప్పకుండా ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఒక వైపు కార్పొరేషన్ పెరిగింది. జనాభా పెరిగింది. విజయవాడ కాని. వైజాగ్‌గాని అక్కడ ఎప్పుడో పాత పోలీసు స్టేషన్‌లేతప్ప కొత్తగా ఏర్పాటు చేసినవి లేవు. అక్కడ వున్నటువంటి ఎంఎస్‌పి రిక్రూట్‌మెంట్‌చేస్తే, అవి కూడా క్యాన్సిల్ చేయడం జరిగింది. జనాభా ఒకవైపు పెరుగుతుంటే అక్కడ శాంతి భద్రతలు కాపాడడానికి సరియైన స్టాఫ్‌లేక, ప్రజలకు అందుబాటులో పోలీసు స్టేషన్‌లు లేక ఏదైన గొడవ జరిగితే వెళ్ళలేని పరిస్థితి వుంది. కాబట్టి, ప్రభుత్వం దాన్ని ఆలోచించి విజయవాడ పట్టణ జనాభాను దృష్టిలో పెట్టుకుని ఆ విధంగా అక్కడ కావలసిన పోలీసు స్టేషన్స్ తప్పకుండా మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను. రోజు జరుగుతున్నటువంటి ఎక్స్‌ట్రీమిస్టు కార్యకలాపాలలో ప్రభుత్వం దగ్గరవున్న వెపన్స్ కన్నా వారిదగ్గర అధునాతన వెపన్స్‌వుండి ఉపయోగించడం జరుగుతున్నది. కాబట్టి. మనం యిక్కడ వున్నటువంటి పోలీసు కేడరుకు అంతకన్నా పవర్‌ఫుల్ అయిన వెపన్స్‌యిచ్చి ఎక్స్‌ట్రీమిస్టును అణచివేయడానికి తప్పకుండా ప్రభుత్వం చేయాలని చెప్తున్నాను, మైక్రోవేవ్ కమ్యూనికేషన్స్ ఒక్క తమిళనాడు రాష్ట్రంలో వున్నది. అది కూడా తప్పకుండా యిక్కడ ఏర్పాటు చేయడానికి ప్రధానమంత్రిగారి మద్దతు తీసుకోవాలి. ఈ రాష్ట్రంలో హోంశాఖామాత్యులు తప్పకుండా దాన్ని ఇంప్లిమెంటు చేస్తారని ఆశిస్తున్నాను. మేము ఒకవైపు శాంతిభద్రతలు కాపాడడమే కాకుండా కొన్ని కొన్ని పోలీసు స్టేషన్‌లలో కొంతమంది బాధ్యతారహితమైన కానిస్టేబుళ్ళను కాని, ఆఫీసర్లుగాని తప్పుచేస్తే ఎప్పటికప్పుడు వారిని వెంటనే సస్పెండుచేసి వారికి ఏవిధంగాను పేవ్‌చేయకుండా అందరిని మొట్టమొదట జైళ్ళకు పంపడం జరిగింది.

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jail Administratian
Fire Services
Stationery and Printing Department
Administration of Justice

గన్నవరంలో కొంతమంది ఎవరో ఒక మైనరును మానభంగంచేస్తే అప్పటికప్పుడు ఎఎస్‌పి గారు వెళ్ళి అరెస్టు చేయడం జరిగింది. జైళ్ళలో వున్నారు. ఐదు నెంబరు టౌన్‌లో కొంతమంది అటువంటి కానిస్టేబుళ్ళను రిమాండుకు పంపడం జరిగింది. ఈ విధంగా ఎన్నో పొరపాటు పనులు చేస్తుంటే, వారిని అరెస్టుచేసి తగినటువంటి న్యాయాన్ని యీ ప్రభుత్వం చేకూరుస్తున్నది. అదే విధంగా కానిస్టేబుల్సు వున్నారు. వారిని ఎక్కడెక్కడో ట్రాన్స్‌ఫర్ చేస్తాం. గ్రూప్ 4 నుంచి గ్రూప్ 3కు ఎడిట్ చేయాలి అదే కాకుండా మనం యిక్కడ పోలీసు హౌసింగు కాలనీ ఏదైతే పెట్టామో అదే విధంగా హాస్టల్స్ వారి పిల్లలు చదువుకోవడానికి వీలుగా పెట్టాలి. కొన్ని హాస్టల్ ఏర్పాటుచేస్తే తప్పకుండా కన్వీనియెంటుగా వుంటుంది. అదే కాకుండా, హాస్పిటల్స్, కూడా సెపరేట్‌గా ఏర్పాటుచేస్తే వారికి, రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసే పోలీసు సిబ్బందికి సరియైన న్యాయం చేకూర్చకలుగుతారు. నాకు యీ అవకాశం యిచ్చిన అధ్యక్షులవారికి నమస్కారాలు తెలియచేస్తున్నాను.

Sri H.B. Narasa Goud (Madakasira) : Mr. Speaker, Sir, as we know the 'yes Government' 'no Government' have gone. The present Government is dedicated to maintain the law and order in the State. As we know, previously, when a S.P. was transferred and orders were passed by the Chief Minister or the Home Minister the Chief Minister or the Home Minister used to call back the file and cancel those orders at the influence of a 'pyraviman'. Those days have gone. The present Government is determined to improve the law and order situation in the State. Just now my friend Mr. Shivrao Shetkar has said that so many D.S.Ps were transferred. It is an admitted fact; we are not denying it. When an officer of the State or when an officer of a District does something wrong, we will definitely take action by transferring him whereas the provious Government even after passing orders used to call back the file and revoke those orders. We are not doing that.

Now, I come to the point of improvemnet of law and order situation. As every body knows when action was initiated and

when it was known that the kith and kin of an MLA or the Minister is involved, again they used to call back that file and revoke those orders. Now such things are not there We should not do something wrong. We are taking action on the erring officers by transferring them or punishing them whether he is an S.P., DSP or a DIG. That is our Telugu Desam Government. Lot of attrocities are going on in Rayalaseema and the entire public knows about it. In Rayalaseema lot of country—made weapons—guns and bombs—were seized In the past Governments never tried to search a single house or a single leader. There is no discrimination, whether he is a Telugu Desam Leader or a Congress Leader. We have seized the country bombs and weapons wherever they are.

(Interruptions)

We have also initiated action against those people. There is a mushroom growth of factories in Rayalaseema preparing country-bombs. This Government has taken a determined step. Our officers did not care for their lives and raided those factories.

Coming to matke, as everybody knows, it is running the lakhs of families. The present Government has done so many wonderful things and in most of the taluqs and districts mutka was stopped. In Ananthapur, recently a matka den was raided and from a single man Rs. 70,000 were seized. If it would have been in the previous Government, they would have swallowed about Rs. 60,000 and accounted for only Rs. 10,000. Now the police officers are anxious to do something good to the public. My friend has just now mentioned, brothel houses are more in the present days. As we all know when Telugu girls were taken to Bombay for prostitution, our Police people went all the way to Bombay, brought them back and restored them to their families. The Telugu Desam Government is determined to do something better for the society Blackmailing connot be continued in this Government.

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt Servants and Other Miscellaneous
Police Administration
Jails Administration
Fire Services
Stationery and Printing Departmens
Administration of Justice

Coming to the extremists, the extremist activities are going on not only in Andhra Pradesh but in the entire country. People are aware how our Member of Parliament Sri Lalit Maken was killed by extremists. Police know that the life of Lalit Maken was in danger. What steps they have taken to protect him. They have withdrawn the guards provided to him What is the expenditure they are incurring on police at Delhi? It is more than half of the budget of the Delhi Metropolitan Council. With less expenditure, we are giving very good service in Andhra Pradesh. Just now my friend has said that 259 C Is. were not provided with vehicles. There is a possibility now. We have taken a determined step that every C I. working in areas where there is the trouble of extremists and areas which are declared as trouble-some will be provided with vehicles. We have allotted more than Rs. One crore for vehicles to the police people.

Coming to the welfare measures for the police, number of housing colonies are coming up now. Compared with the other States, Andhra Pradesh is first in the construction of houses for police people So for number of police stations were in rented buildings. Within a pan of two to three years every police stations will be having its own building and lock ups.

My friend has said that there is lot of corruption. I can say that there is little corruption now Compared the past Governments, I hope corruption was reduced by sixty per cent. Still some percentage of corruption is there in the police. I hope the present Government will check it by not encouraging the corrupt officials.

I would like to submit that there should be a directorate to train our prosectors. We are filing charge sheets and after doing so, our departments are not caring whether that cass has ended in acquittal or conviction. But, after filing the charge sheet the process should be more effective so that the culprit will be

punished. In this aspect, I would like to suggest that there should be a Directorate of Prosecutions so as to give some kind of training to our prosecutors. The present type of recruiting APPOs and POs is not encouraging. The Collector sends a panel of three names out of which one will be selected. It is not correct. At least antecedents have to be checked ; parformance has to be examined; and integrity has to be weighed. Only after that they should be selected. Then the Police Department will have its own weight. When we take statistics, more than 60 per cent of the cases are ending in acquittal. This is not fair for any Government, whether it is Telugu Desam or any other Government. When the charge-sheet is filed, we have ts see that all the witnesses stand with their version, whether it is u/s 164 or 162 Cr.P.C.... They shoulp have that spirit to see that the case is convicted, and we will have a very good administration. I request the Home Minister, through you, to have a Directorate of Prosecutions and strengthen the ability of our prosecuting authorities in future. Thanking you, very much.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ : అధ్యక్షా, ఈ పద్దును బారంతో కూడిన పద్దుగా హోంమంత్రి వసంత నాగేశ్వరరావుగారు ప్రవేశపెట్టారు. రెండు, మూడు సంవత్సరాల వైఫల్యాలు, కావించిన కృషి కూడా యిందులో చాలా వివరంగా వ్రాశారు. దాదాపు 113 కోట్ల రూపాయలు మంజూరు చేయమని, అంతేగాక పోలీస్ డిపార్టుమెంట్ యొక్క స్థితిగతులను మెరుగుపరచడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి యింత మొత్తం కావాలని కోరడం సమంజసమైన కోర్కె. పోలీస్ డిపార్టుమెంట్‌ను సంస్కరించడానికి కానివ్వండి, పోలీస్ డిపార్టుమెంట్‌ను పటిష్టవంతం చేయడానికి కానివ్వండి, ఎవరికి అభిప్రాయ బేధాలు వుండవలసిన అవసరం లేదు. పోలీస్ డిపార్టుమెంటులోని అధికారులలో మంచివారూ వున్నారు, చెడ్డ వారూ వున్నారు అనే విషయం మనం గమనించవలసి వున్నది. మన రాష్ట్రంలో 6 కోట్ల మంది ప్రజలు వున్నారు. ఈ ప్రజల యొక్క శాంతి భద్రతలను కాపాడడానికి కావలసినంత పోలీస్‌ఫోర్స్ లేదనేది మొదటి నుంచీ మనం అనుకుంటూనే వున్నాం.

Treasury and Accounts Administration.
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous.
Police Administration.
Jail Administration.
Fire Services.
Stationery and Printing Department.
Administration of Justice.

ఎందుకంటే శాంతిభద్రతలను కాపాడడానికి కావలసిన యంత్రాంగాన్ని సమకూర్చుకోవడంలో, మొదటి నుండి ప్రభుత్వం వైఫల్యం చెందుతూ వుంది. ఈ ఆధునిక యుగంలో క్రొత్త నేరాలు, అపరాధాలు జరుగుతూవున్నాయి. వీటిని అదుపులో వుంచడానికి కావలసిన పోలీస్ ఫోర్స్‌ను సమకూర్చడంలో గవర్నమెంట్ వైఫల్యం చెందుతోంది.

అందువల్ల శాంతిభద్రతల విషయములో మనము ఆలోచించినట్లయితే కొంత వరకు కంట్రోలుచేసి శాంతిని కాపాడామనే మాట వీరు చెబుతున్నారు. ఒకవైపు అతివాదులు విచ్చలవిడిగా హత్యారాజకీయాలు జరుపుతున్న సంగతి మనకు తెలిసినదే. అయితే ఈ అతివాదులు కొన్ని సందర్భాలలో దోపిడి వర్గాలతో చేతులు కలిపి సోవియట్ రష్యాపై ధ్వజమెత్తడం, భూస్వాములతో చేతులు కలపడం ఒక కంట మనము చూస్తున్నాము. దీనిని అరికట్టడానికి మీరు తీసుకుంటున్నటువంటి శ్రద్ధ ఏదయితే ఉందో అ శ్రద్ధలో మా విమర్శ ఒకటి ఉంది. వారు హత్యా రాజకీయాలు జరుపుతూ ఉంటే ఎన్‌కౌంటర్ను పేరుతో మీరు కాల్చేస్తున్నారు. మీరు కాల్చేసిన హత్యారాజకీయాలను మేము చేయడం లేదు. మీరు కాల్చేపేటటువంటి దృక్పథం సవరించుకోవాలనే దానిలో ఇటు హత్యారాజకీయాలు జరుపుతూ అటు భూస్వామి వర్గాలతో కలుస్తున్న వారిని అరికట్టడములో మీరు రెండింటి విషయంలోను ఒకే సమయంలో విఫలం చెందారు. గతములో కూడా ఇదే జరిగింది. ఇప్పుడూ అదే జరుగుతూ ఉంది దానిని దీనిని మాపార్టీ ఖండిస్తూ ఉంది. హత్యారాజకీయాల విషయంలో గాని ఎన్‌కౌంటర్స్ పేరుతో చంపే విధానాన్ని అరికట్టడములో పోలీసు డిపార్టుమెంట్ డిష్ణమసి అర్థం కావడం లేదు. జరిగిపోయే నష్టాలు జరిగిపోతూ ఉన్నాయి, వివరాలు చెప్పాలంటే మహాభారతంలా ఉంటుంది. వారం రోజులలో ఇద్దరు ఎస్‌ఐలను మొన్న కరీంనగర్‌లోను, నిన్న కాజీపేటలోను చంపుకున్నారు. కాజీపేట పెద్ద రైల్వే జంక్షన్ అక్కడ ఆర్‌పిఎఫ్ ఎస్.ఐ యాదగిరిరెడ్డి తన భార్యను మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో మహబూబాబాద్ పంపించడానికి వస్తే స్టేషన్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై మారణాయుధాలతో దాడిచేసి ట్రెయిన్‌లో ఒక బోగిని నాశనంచేసి

ప్రజలను శీతావహాలనుచేసి చంపితే మీ పోలీసు ఉన్నతాధికారులు అక్కడ రక్షణ కల్పించలేకపోయారు. ఇంకా ఇటువంటివి చెప్పాలంటే చెప్పవలసినవి చాలా ఉన్నాయి. అందుకోసం పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించి ఆంధ్ర దేశానికి రక్షణ సమకూర్చడంలో తెలుగుదేశం ప్రభుత్వంలో హోమ్ మినిస్టర్‌గా వైఫల్యం చెందితే ఆ బాధ్యత మీ మీద ఉంటుంది కదా. ఎట్లా దీనిని స్ట్రెంగ్తన్ చేయాలి. ప్రజల ధన మాన ప్రాణాలను రక్షించడానికి మీరు తీసుకుంటున్న స్టెప్స్ ఏమిటి అనేది కనపడటంలేదు. 1983, 1984, 1985 లో ఈరోజు వరకు మీరు అంకెలు ఏ రకంగా ఇచ్చినా దీనిని ఆలోచన చేయడానికి మార్గాలను మీరు ఏమాత్రమూ చూడడం లేదని చెప్పి మనవి చేస్తున్నాను. ఎక్కడ చూసినా ఈ సోషల్ అగ్రెషన్ ఒక పెద్ద ఎత్తున జరుగుతూ ఉంది. ఆంధ్రదేశం ఆంధ్ర దేశమే కాదు మొత్తం భారతదేశం వర్గ సంఘర్షణలో ఉంది. దీనిని అరికట్టవలసిన బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ పైన ఉంది. దీనిపైన శ్రద్ధ తీసుకోవడం లేదు. గతములో సోషల్ అగ్రెషన్ జరిగినప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఖండించింది. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతూ ఉంది. ఒక బలవంతమైన వర్గం ఆనండి; అగ్రజాతి వ్యవస్థ అనండి ఆ వ్యవస్థకు వ్యతిరేకముగా ఒకడు బండిమీద పోతూ ఉంటే వాడిముందు దరిద్రభాగ్యుడైన వాడు ఒకడు బండి ముందు పరిగెత్తేటటువంటి బాండెడ్ లేబర్ దృక్పథం, చారిత్రాత్మకమైన పోరాటలు జరిగాలు. హరిజనులపైన గిరిజనులపైన ఈవేళ సాంఘిక అన్యాయం జరుగుతూ ఉంది. దానిని అరికట్టడంలో పోలీసులు ఉండవలసిన విధానం ఉండవలసిన నిష్పత్తిలో లేకపోతే అసలు కేసు స్వరూపమే మారిపోతుంది. కారంచేడులో జరిగిన ఘటనలపైన పోలీసులు వాస్తవముగా అక్కడ ఉన్నటువంటి రెండు వర్గాలను అదుపులో ఉంచడానికి కొంచెము మేలుకువగా ఉండినట్లయితే నిజముగా కారంచేడు నేడు లైట్‌లో ఉండేది కాదు. లేకపోతే మనమందరం మొత్తుకోవలసిన పరిస్థితి లేదు. రెండు వైపులా స్వయముగా వారు కేంద్రీకరించి ఏమి జరుగబోతుంది అని కాస్త ఆలోచించినట్లయితే ఇలా ఉండేది కాదు. వారికి జరిగింది ఏదో జరిగింది అన్న డి.ఎస్.పి.కి మేము డిమాండ్ చేస్తే తగిన శాస్తి చేశారు. కాని ఆ రకంగా సోషల్ అగ్రెషన్ జరుగుతూ ఉంది. దీని విషయములో పోలీసుల చిత్తశుద్ధి, పోలీసుల ఆవస

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jails Admiministration
Fire Srevices
Stationery and Printing Department
Adminrstration of Justice

రాలు చూడవలసిన గురుతర బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. రామకృష్ణాపురం కారంచేడులలో ఇంకా అనేక గ్రామాలలో జరుగుతున్న వాటి విషయంలో ఆలోచించ వలసిన బాధ్యత మనపైన ఉందని మనవి చేస్తున్నాను.

అదే రకంగా మానభంగాలు జరుగుతున్నాయి. ధన మాన ప్రాణాలుతీసే ఘటనలు జరుగుతున్నాయి. ఈ మానభంగాలు కామాంధులుచేసే కార్యక్రమాలు. అయితే ఇటువంటివి జరగకుండా అదుపులో ఉంచవలసిన పోలీసులు కూడా పోలీస్ స్టేషన్స్‌లో మానభంగాలు చేస్తున్నారు. పోలీసుస్టేషన్స్‌లో మానభంగాలు జరుగు తున్నాయి అంటే ఇది సిగ్గుచేటయిన విషయం. పోలీసు స్టేషన్స్‌లో జరుగుతున్నటు వంటి మానభంగాలను అరికట్టడంలో విస్మరిస్తున్నారు అంటే గతములో జరిగింది ఇప్పుడూ జరుగుతూ ఉంది. మీరు అరెస్టు చేశామని ఒకమాట చెపుతున్నారు. మీరు కారకులైన వారిని అరెస్టు చేశారు. చేయలేదని నేను అనడం లేదు. వారిని శిక్షించారు వారి డ్రెస్ ఊడబీకారు, వారి టోపీ క్రింద పడేశారు. ఇలాంటి నైతిక విలువలు పెంచి రికార్డులో ఇట్లాంటివి అరికట్టడములో జరిగిన పొరపాట్లకు మొత్తం డిపార్టుమెంట్ బాధ్యత వహించి మోయవలసిన అవసరం వచ్చింది. ఈ రేప్స్ అరికట్టడం అలాగే సోషల్ అప్రెషన్ విషయములో తగిన చర్యలు తీసుకొని ఉంటే ఈనాడు రేప్స్‌కాని స్త్రీల ధనమాన ప్రాణాలను దవుర్భాగ్యమైన స్థితిలో ఉండవలసిన పనిలేదు. స్త్రీలకు సమాన హక్కులు కావాలనే వారి ముందు ఇట్లాంటివి జరగకూడదు. హక్కులకోసం పోరాటాన్ని సాగిస్తూనే ఇటువంటివి కొనసాగుతున్నాయంటే ఇది సిగ్గుచేటయిన విషయం. కాంగ్రెసు వారి టైములో అలాగే తెలుగుదేశం ప్రభుత్వంలో మాకున్న కన్‌విక్షన్ మాకు ఉందనే అభిప్రాయం చెబుతున్నాను.

మీరు దానిని కాపాడుటలో వైఫల్యం చెందుతున్నారని విచారంతో మనవి 1.00 p.m
చేస్తున్నాను. దీని విషయంలో కట్టుదిట్టాలతో ప్రొసీడ్ కావలసిన అవసరం వుంది. ఎక్కడైన పునరావృతం అయితే కఠినంగా శిక్షించవలసిన బాధ్యత మీ మీద వుంది. లాఠీ ఛార్జీ, బాష్పవాయు ప్రయోగం, కాల్పులు కాల్చడం చేస్తున్నారు పోలీసులు.

పోలీసు డిపార్టుమెంటు న్యాయస్థానాల పాత్ర మినిమైజ్ చేస్తున్నది. న్యాయస్థానాలు చేయవలసిన పని పోలీసు డిపార్టుమెంటు తన చేతులలోకి తీసుకొంటోంది. అపరాధి పైన ప్రాసిక్యూషన్ లాంచ్‌చేసి కోర్టుకు వదిలివేయండి. ఏమి జరిగితే దానిని జరగనివ్వండి. పోలీసుల చేతికిరాగానే అంతా మేమే కాపాడగలము, అపరాధిని శిక్షించగలము అనే అహం పెరిగింది. అపరాధిని బాదడం మొదలు పెడుతారు. మన రాష్ట్రములోనే ఎంతమంది చచ్చారో చెప్పమంటారా? లాఠీ దెబ్బలతో చచ్చిపోయారు. ఎందుకు పోలీసు డిపార్టుమెంటు అపఖ్యాతి పాలవుతుంది? అపరాధి పైన ప్రాసిక్యూషన్ లాంచ్‌చేసి కోర్టుకు అప్పగించండి. కలంలో దమ్ములేనివారు కాగితంమీదపెట్టి వ్రాయలేరు. వ్రాసి మంచిగా కన్విన్స్ చేయలేరు. అవసరమైన శిక్షను యిప్పించలేరు అనే అసమర్థత కన్పిస్తుంది. దీనిని సంస్కరించవలసిన అవసరం వుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఏది వచ్చినా పోలీసు డిపార్టుమెంటుకు పరీక్షకు వస్తాయి. పండగ వచ్చినా, పబ్బంవచ్చినా, తిరణాళ్ళువచ్చినా, ఉధృతమైన పోరాటాలువచ్చినా పోలీసు డిపార్టుమెంటు కొలబద్ద. దీనిలో చిత్తశుద్ధి కలిగిన అధికారులున్నారు. ఎందుకు వచ్చిందీ అవస్థ. ఎన్నికలు బాగా జరగాలి అనుకొంటారు, దానిలో పనిచేస్తున్న వారికి కన్విక్షన్స్ వుండకూడదనను. ఆ పదవికి రాజీనామాచేసి ప్రజలలోకివచ్చి ఎన్నికలలో పాల్గొంటే యిబ్బంది లేదు. అందులో వుండి, అధికార దుర్వినియోగంతో డబ్బుతీసుకొంటూ పాక్షిక దృక్పథంతో ప్రభుత్వమిచ్చిన ఆదేశాలను కాలదన్ని ఇష్టంవచ్చిన రీతిలో నడిచిన అధికారులు ఈ రెండు ఎన్నికలలో కనపడ్డారు. ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కొన్ని విషయాలు యిక్కడ యిచ్చారు. ఏ జిల్లాలో వున్నారు, ఏ జిల్లాలో లేరనే విషయం వారికి తెలిసివుంటే రెక్టిఫై చేసుకొనడం అవసరం. అన్ని పార్టీల వారూ ఎన్నికలలో నిలబడడానికి, వారి ప్రణాళికలు ప్రజలకు వివరించడానికి, స్వేచ్ఛగా ఓట్లు అడగడానికి వున్న విషయాలను మరచిపోయి పోలీసు వారికి యిష్టము లేనివారిని చెదరగొట్టడానికి ప్రయత్నం చేయడమంటే కంచే చేను మేసినట్లు వుంటుంది. ఈ అధికారాన్ని ఈ పద్ధతిలో ఆచరణలో పెడితే ప్రజాస్వామ్యము మిగలదు. అరాచకత్వానికి దారి తీస్తుంది. యిక జైల్స్ విషయం రెండు, మూడు మాటలు చెబుతాను.

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jail Administratian
Fire Services
Stationery and Printing Department
Administration of Justice

రాష్ట్రంలో 4, 5 సెంట్రల్ జైల్స్ వున్నాయి. వరంగలులో సెంట్రల్ జైలు వుంది. ఆ జైలు అధికారులు ప్రభుత్వమిచ్చిన ఆదేశిక సూత్రాలను ఉల్లంఘిస్తున్నారు. నేను 5 సంవత్సరాలు జైలులో వున్నాను. నిజామ్ గవర్నమెంటు యిచ్చిన మాన్యువల్ చూశాము. అక్కడున్న మేనూ చూశాము. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలములో జైలులో వున్నాం. వారు జైలుకు పోలేదు. వారి జైలులోకి మేము రాలేకపోయినా మాకు జైళ్ళ పరిస్థితి బాగా తెలుసు. కొన్ని ప్రాథమిక హక్కులున్నాయి. ఏ ఖైదీకి అయినా జబ్బు చేస్తే గవర్నమెంటు ప్రొవైడ్ చేసిన డబ్బుతో మందులు కాని యివ్వవలసి వుంటుంది. "నీ దగ్గర ఎంత డబ్బు ఉంది, నీ బ్యాంక్ అకౌంటులో ఎంత డబ్బు వుంది, నీవు డబ్బు యిస్తేనే నీకు డాక్టరు వ్రాసియిచ్చిన మందులు కొని యిస్తాము" అని జైలు అధికారులు చెబుతున్నారు. యిది ఎక్కడి న్యాయము? ఖైదీల విషయంలో జైలు అధికారులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. వరంగల్లు జైలులోని నా మిత్రులను కలిసివచ్చాను. వరంగల్లు జైలులోనే కాదు. చంచలగూడాలోను, ముషీరాబాదులోను ఇదే విధంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఆరోగ్యం బాగా లేని ఖైదీలపైన పశుబలాన్ని ఉపయోగించి దెబ్బలు కొట్టి పని చేయిస్తున్నారు. ప్రభుత్వం కొన్ని రాయితీలు కల్పిస్తూ ఆదేశాలు యిచ్చారు. వాటిని జైలు అధికారులు అబ్జర్వ్ చేయడం లేదు. పెరోల్ లిబరల్‌గా యివ్వక పోయినా హైకోర్టు యిచ్చిన ఆదేశిక సూత్రాలను అయినా అమలుపరచాలి. దినకర్మలు, పెండ్లిండ్లు విషయంలో కొంత లిబరల్‌గా వుండాలి. ఇలాంటి వాటిది బ్రిటిష్ ప్రభుత్వ కాలము నుంచి కొన్ని రాయితీలు కల్పించారు. జనతా గవర్నమెంటు యిచ్చింది. వాటిని పాటించాలని మనవిచేస్తున్నారు. శాంతిభద్రతలు మనరాష్ట్రంలో ఏమాత్రం బాగా లేవని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, పోలీసు వ్యవస్థ 125 సంవత్సరాల వ్యవస్థ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సంస్కరించబడానికి ఎంతో మంది చెప్పారు. పోలీసు వ్యవస్థ అధికారంలో వున్న పాలక ముఠాలను కాపాడే పరిస్థితులలో వుంది అని తెలుగుదేశం పార్టీ తన మానిఫెస్టోలో వ్రాసుకొంది. యిప్పుడు

ఆచరణలో దానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. బ్రిటిష్ కాలపు సూక్తిని ఆధారం చేసుకుని దండం దశ గుణం భవేత్ అన్నట్లు పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళిన వారిని హింసించి శాంతిభద్రతలను కాపాడాలనే పరిస్థితి కన్పిస్తోంది యిది యదార్థమని చెప్పకతప్పదు జాతీయోద్యమ కాలము నుంచి చెబుతున్న కాంగ్రెస్ వారూ అధికారంలోకి వచ్చిన తరువాత అవసరమైన చర్యలు తీసుకొనలేదు. 1977లో జనతా గవర్నమెంటు ఒక కమీషన్ వేస్తే వారు ఒక నివేదికను ఇచ్చారు. ఆ నివేదిక గాలికి పోయింది. తరువాత మరల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మన రాష్ట్రంలో కోన రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన ఒక కమీషన్ వేశారు. ఆకమీషన్ మే 1984లో రిపోర్టు యిచ్చింది. దానిని పరిశీలించి సూచనలు యివ్వడానికి ఒక కమిటీని వేశాడు. ఈ పద్దు చర్చకు పెడుతు ఆ రిపోర్టును మాకు నిన్ననే ఇచ్చారు. 22 అధ్యాయాలు, 341 పేజీల రిపోర్టు దానినంతా చదివి చెప్పడం సాధ్యం కాదు. పోలీసు వ్యవస్థ పరిశుద్ధమైన నియమ నిబంధనలకు లోబడి వుండాలి తప్ప భిన్నంగా వుండడానికి వీలు లేదు. ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు 24 గంటల కంటే ఎక్కువ పోలీసు లాక్‌అప్‌లో వుంచకూడదు. కాని 48 గంటలు, ఇంకా రోజుల తరబడి వుంచుతున్నారు పెర్చి వారంటు పెడితే అక్కడనుంచి యిక్కడకు త్రిప్పే పరిస్థితి కలుగుతోంది.

ఇది పూర్తిగా మారాలి. ఏదైనా దరఖాస్తు యివ్వడానికి పోలీసు స్టేషనుకు పోతే తన్ని పంపిన ఘటనలున్నాయి. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఎన్నో ఉదాహరణలు యివ్వగలను కాని టైములేక చెప్పడం లేదు. 107, 110 సెక్షన్స్ పెట్టి సంవత్సరాలతరబడి కేసు కొనసాగిస్తున్నారు ఈ పద్ధతి అంతరింపచేయాలి. యధార్థాలను రాబట్టాలనె పేరుతో ఇంటరాగేషన్ అనే పేరుతో పురాతన పద్ధతులనే అనుసరిస్తున్నారు కళ్ళలో కారం కొట్టడం, గోళ్ళలో సూదులు గ్రుచ్చడం వంటివి అనుసరిస్తున్నారు ఇవి పోవాలి. ఆధునిక పద్ధతులను తీసుకురావాలి. పోలీసు వ్యవస్థలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. పోలీసులు రక్షకభటులు అనే భావము కల్గాలి తప్ప భక్షక భటులుగా మారకూడదు. పోలీసుల సంక్షేమంపట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. వారి పెండ్లికి-కాని, వారి పిల్లవాళ్ళ పెండ్లికి కాని రు. 1500/-లు

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jail Administratian
Fire Services
Stationery and Printing Department
Administration of Justice

యివ్వవచ్చునని వుంది. ఇది చాలదు. పెంచాలి. వారి వేతనాలు పెంచాలి. ఇంటి అద్దె అలవెన్సు పెంచాలి. లంచగొండులకు, దుర్వ్యాపములకు, 10 మంది వత్తాసు వున్నవారికి ఉద్యోగాలలో ప్రొమోషన్స్ దొరుకుతున్నాయి తప్ప సామర్థ్యాన్ని గమనంలోకి తీసుకొనడం లేదు. సమర్ధతను గమనంలోకి తీసుకోవాలి. మానభంగాలు, హత్య కేసులను సెషన్స్ జడ్జి స్థాయిలోని వారిచేత విచారణ జరిపించాలని పోలీసు కమీషన్ రిపోర్టులో చెప్పారు. పోలీసు స్టేషనులోపెట్టి అక్రమంగా హింసిస్తున్నారని ఆరోపణ వుంది. పోలీసుల మనోనిబ్బరం దెబ్బతింటుందనే ఉద్దేశ్యములో మంత్రిగారు సమర్థించడం ప్రారంభిస్తే ప్రజలనుంచి వ్యతిరేకతవస్తుంది. అక్రమ పద్ధతులకు పూను కొనే అధికారంను ట్రాన్సఫర్ చేసి విచారణజరిపించాలి. అక్కడేవుంచి విచారణచేయడం సరికాదు. కార్యనిర్వాహక విభాగంనుంచి న్యాయ విభాగాన్ని వేరుచేయాలని చాలకాలం నుంచి ఆందోళను జరుగుతోంది. ఈ నాటికి న్యాయ విభాగాన్ని విడతీయలేదు. ఏజన్సీ ఏరియాలలో యిప్పటికి చాలచోట్ల అమలులోవుంది. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడం కష్టము. అనేక పనులు వుంటాయి, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటుకు జుడీషియల్ పవర్స్ అప్పగించటం సరియైనదికాదు. జాతీయోద్యమ కాలం నుంచి వున్న ఆందోళనకు విలువయిచ్చి న్యాయ విభాగాన్ని విడతీయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

దానిని తప్పనిసరిగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పోతే సబ్ జైల్స్ చాలా అధ్వాన్నంగా వున్నవి. వాటి పరిస్థితిని బాగుపర్చాలి. వాటిల్లో రేషను సరిగా యివ్వడం లేదు. నరకకూపాలలాగా వున్నవి. పది మంది వుండడానికి వీలువున్న చోట 20 మందిని వుంచుతున్నారు. వాటి పరిస్థితిని మెరుగుపర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నారు.

శ్రీ ఆలపాటి ధర్మారావు (దుగ్గిరాల) : అధ్యక్షా, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పద్దు క్రింద 19 కోట్ల చిల్లరచూపెట్టారు. హెచ్చు మొత్తం కాదు. ఈ వ్యవస్థ పట్ల యీ ప్రభుత్వానికి వున్న ఉదాసీన భావాన్ని చూస్తే విచారముగా వుంది.

గత రెండున్నర సంవత్సరాల నుండి రాష్ట్రములో వున్న 322 మున్సిఫ్ కోర్టుల్లో 225 కోర్టుల్లోఆఫీసర్సులేరు. ఇటీవల వందకోర్టును ఓపెన్ చేశామన్నారు. 55 సం॥లకు రిటైరుచేయాలనే జిమ్నాస్టిక్‌ఫీట్సు మొదలు పెట్టడంతో రెండున్నర సంవత్సరాల నుండి 225 మున్సిఫ్ కోర్టుస్ ఖాళీగా వున్నవి. జైలుకు పోయిన వాడి గురించి విచారించడానికి లేదు, బయట వున్నవారిని లోపలకు పంపే పరిస్థితిలేదు. కొంప మునిగిపోతుందంటే యింజక్షన్ యివ్వడానికి పరిస్థితిలేదు. రెండున్నర సంవత్సరాల నుండి అడ్మినిస్ట్రేషను స్థంభించి పోయింది. ప్రజలు బాధపడుతున్నారు. పబ్లిక్‌కు యీ విధమైన యిన్‌కన్‌వినియన్స్ వుండగా మరొకవైపు మున్సిఫ్ కోర్టులో వుండే డజన్‌కుపైగా స్టాఫ్‌కు రెండున్నర సంవత్సరాల నుండి పనిలేకుండా కూర్చోబెట్టి జీతాలు యివ్వడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రజాధనం వ్యయం అవుతున్నది. పరిపాలన జరగడంలేదు. లా ఆఫీసర్సు ఎపాయింటుమెంటు గురించి ట్రెజరీ బెంచెస్ నుండి వర్పెగౌడుగారు మాట్లాడారు. మెరిట్ కం ఎఫిషియన్సీని బేసిస్‌గా తీసుకోవాలని చెప్పారు. సంతోషం. కాని అలా జరగడం లేదు. పార్టీ లాయల్టీని చూస్తున్నారు. డిస్ట్రిక్టు జడ్జీ పంపిన పేనల్‌ను ఖాతరు చేయడం లేదు. ఇది న్యాయపరిపాలనకు దోహదం చేయదు. అరాచకానికి దారితీస్తుంది. మన రాష్ట్రములో వసూలుచేస్తున్న కోర్టు ఫీజులు పెరిగిపోతున్నాయి. ఇతర రాష్ట్రాలలో పోల్చిచూస్తే - ముఖ్యంగా మదరాసుతో పోలిస్తే - మనవద్ద చాలా ఎక్కువగా ఉంది. పేదవారికి చాలా హిండ్రెన్స్‌గా వుంది. నూటికి పది రూపాయలు కట్టవలసి ఉంటుంది. ప్రాసెస్ ఫీజును తెలియకుండా ఎప్పటికప్పుడు పెంచుతున్నారు. కాగితము లోపల వేసినా బయటకు తీసినా ఫీజు కట్టవలసి వస్తోంది. ప్రాసెస్ ఫీజును తగ్గించాలి. జ్యుడిషియరీ మీద ఆదా చేయాలంటేది ఆలోచించకుండా దానిమీద వచ్చిన ఆదాయన్ని దానిమీదే ఖర్చుపెడితే బాగుంటుంది. జడ్జిమెంటు కాపీలను సప్లయి చేయడానికి కూడా ఫీజు తీసుకుంటారు. ఫ్రీ కాపీ సప్లయి చేసే సిస్టం వుంటే బాగుంటుంది. కోర్టుల్లో స్టేషనరీ లేదు, ఫర్నిచరు లేదు. వాటి గురించి శ్రద్ధతీసుకోవాలి. ముఖ్యంగా జ్యుడిషియల్ ఆఫీసర్సు యిండిపెండెంటుగా రెస్పెక్టుఫుల్‌గా వుండాలంటే వారికి ప్రభుత్వ క్వార్టర్సు వుండాలి. ప్రైవేటు యిండ్లను అద్దెకొరకు వెదకడం మొదలుపెడితే ఆయన గౌరవం పోతుంది. ఇంటెగ్రెటీ, హానెస్టీకి యిబ్బంది

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jails Administration
Fire Services
Stationery and Printing Departments
Administration of Justice

వస్తుంది. అందుకని జ్యుడిషియల్ ఆఫీసర్సుకు యిండ్లు కట్టించాలి. వెంగళరావు గారి ప్రభుత్వములో 4 కోట్ల రూపాయలు మంజూరీచేసినందువల్ల చాలాచోట్ల కట్టారు. క్రొత్తగా కోర్టుపవచ్చినచోట క్వార్టర్సు కట్టలేదు. ఇప్పుడేమో వాటికి ఎలాట్‌మెంటు లేని పరిస్థితి వుంది. మాకు సప్లయిచేసిన నోటులో చూస్తే.

I will quote : "The Eighth Finance Commission has recommended for providing a sum of Rs. 590.10 lakhs for the construction of 66 court buildings, 303 residential quarters and for providing certain amenities in the court buildings at 114 places in the State during the ppriod from 1985-86 to 1988-89. However, the number of court buildings and residential quarters to be constructed out of the funds provided by the Government of India on the recommendation of the Eighth Finance Commission had to be reduced to 46 court buildings and 164 quarters according to the plans and estimates of the State Government. This is the unfortunate thing. అని మనవి చేస్తున్నాను. ఎనిమిదవ ఫైనాన్స్ కమీషను రికమండు చేసి సెంటరు నుంచి-డబ్బు వచ్చినా కట్టకుండా వుంచడం అనేది విచారకరము. ఈ సంవత్సరము, రాబోయే సంవత్సరంలో కోర్టు బిల్డింగ్సుకు అదనంగా ఫండ్సు వున్నవా అంటే 45 లక్షలు ఎలాట్ చేశారు. పాతబకాయలు తీర్చడానికి చాలదు, యీ సంవత్సరం కట్టరు, వచ్చే సంవత్సరము కూడ వుండవు అని చెబుతున్నారు. దీనినిబట్టి న్యాయపాలన దివాళాకోరుగా వుందని మనవి చేస్తున్నను.

ఇక పోలీసు అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి మిత్రులు చెప్పారు. రామచంద్రారెడ్డి కమీషనును ఎపాయింటు చేశారు. కాని రామచంద్రారెడ్డిగారు ఏవైతే చేయుమని చెప్పారో అవి చేయడం లేదు, ఏవి అయితే చేయకూడదనిచెప్పారో వాటిని అమలు జరుపుతున్నారు. ఇది విచారకరమైన పరిస్థితి.

The disease of lawlessness is spreading. అని వారు చెప్పారు. ఇంకా వారు చెప్పిందేమంటే.

Recruitment of police should be above all suspicion, అని, అనుమానం లేని పరిస్థితులలో యిండిపెండెంటు అథారటీ ఎపాయింం చేయాలని. కాని సర్వీసు కమీషను నుంచి తీసివేసి డిపార్టుమెంటే చేయాలని ఈ రోజు తీసుకున్న నిర్ణయంవల్ల అక్రమాలు జరుగడానికి అవకాశం వుంది. ఫ్రీక్వెంటు ట్రాన్స్ఫర్సు చేయకూడదని వారు చెప్పారు. గత రెండున్నర సంవత్సరాలలో మావద్ద ముగ్గురు ఎస్ పి.లను మార్చారు. ఎఫిషియంట్ గ, ఆల్ రైట్ గా వున్న ఆఫీసర్సును ట్రాన్స్ ఫర్ చేశారు. కరప్టు ఆఫీసర్సును ట్రాన్స్ఫర్ చేస్తే సంతోషిస్తాం కాని ఎఫిషియంటు ఆఫీసర్సును చేయడం ఎందుకు ? అట్లా చేయడం వల్ల certainly it leads to demoralisation and failure of the administration. అని మనవి చేస్తున్నాను.

Police must be insultated from extraneous forces, అని రామచంద్రారెడ్డి గారు చెప్పారు. కాని యీరోజు చూస్తున్నాము. పోలీసు స్టేషనులో ఏ విషయములో అయినా పార్టీ జోక్యం లేకుండా జరగడంలేదు. రిపోర్టు అయిన ప్రతి విషయములో కూడ జోక్యం చేసుకోవడం జరుగుతున్నది. అది మినేస్ అని మనవి చేస్తున్నాను. క్లీన్ అడ్మినిస్ట్రేషను వుండాలంటే they should not yield to pressures.

ఫ్రీక్వెంటు ట్రాన్స్ఫర్సు వున్నప్పుడు వారు యీల్డు అవుతారు. న్యాయం చేయకుండా పోతారు. ఇక క్రైం రేటు చూస్తే 1983 నుండి 85 వరకు విపరీతంగా పెరిగిపోయిందని మీ రిపోర్టులోనే వుంది. At page 16.

"Crrmes like murders, robberies, cattle thefts, riotings, kidnapping and abudction have shown an increase."

యీ మూడు సంవత్సరాలలో తీవ్రమైనటువంటి నేరాలు పెరిగిపోతున్నాయి. అది దురదృష్టకరమయినటువంటి విషయము. రాష్ట్రములో టెర్రరిస్టు యాక్టివిటీస్ పరిస్థితి అదుపు తప్పినట్లుగా కన్పిస్తున్నది మొన్నటి హోం మినిష్టరు గారి స్టేటుమెంటునుబట్టి. ఇంతవరకు కొన్ని జిల్లాల్లోనే వుండనుకుంటే యిప్పుడు అది అన్ని జిల్లాలకు ప్రాకినట్లుగా ఉంది. ప్రజలు సాక్ష్యం చెప్పడానికి భయపడుతున్నారు.

Treasury and Accounts Administration
Pensions
Loans to Govt. Servants and Other Miscellaneous
Police Administration
Jails Admiministration
Fire Srevices
Stationery and Printing Department
Adminrstration of Justice

పోలీస్ ఎక్సెస్ ఎట్లా వుందో రోజూ చూస్తున్నాము. స్టేషన్లో మనుష్యులను చంపడం, రేప్ చేయడం, ముఖ్యమంత్రిగారి భాషలో చెప్పాలంటే మామూలు కథ అయిపోయింది. దానికి ఫుల్‌స్టాప్ వుండాలి.

పేదవారిమీద లాండు లార్డ్సు ఎటాక్స్ చేయడం పెరిగిపోయింది. అదేవిధంగా 1.30 p.m. రేప్స్ కూడా పెరిగిపోతున్నాయి. కనుక వాటిని అరికట్టుటకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. గత 2 1/2 సంవత్సరాలనుండి గాంబ్లింగు క్లబ్బులు వృద్ధిచెందినాయి. ఇదివరకు ఒక క్లబ్‌లో 100 మంది ఆడితే ఇప్పుడు 400 మంది ఆడుతున్నారు. ఇదివరకు ఒక చేనులో ఒక గ్యాంబ్లింగ్ ఉంటే యిప్పుడు నాలుగు వున్నాయి. అటువంటి పోలీసు అధికారులనే వాటి మేనేజ్‌మెంట్సువారు వేయించుకొంటున్నారు. ఈ గాంబ్లింగు దినదినాభివృద్ధి చెందుతున్నది.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : ఈ సమావేశమును రేపు అనగా 4-9-85వ 1.32 p.m. తేదీ ఉదయం 8-30 ని.ల వరకు వాయిదా వేస్తున్నాను.

ఈ సమావేశం మరునాడు అనగా బుధవారం 4-9-85వ తేదీ ఉదయం 8-30 ని.ల వరకు వాయిదా పడినది.